# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 28, జనవరి 2025 | 16 పేజీలు


## అర్ధరాత్రి.. ఆరుబయట అసాంఘీక కార్యకలాపాలు...



8లో..

### మాజీ ప్రజాప్రతినిధికి దేహశుద్ధి.. 100కు డయల్.. పోలీసుల రంగ ప్రవేశం.. అంత హైడ్రామా..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో నాయకుడు ప్రజలకు ఆదర్శంగా ఉండి, గ్రామాలను, పట్టణాలను అభివృద్ధి దిశలో దిశలో నడిపించవల్సిన ఓ మాజీ ప్రజాప్రతినిధి అర్ధరాత్రి పూట ఆరుబయట అసాంఘీక కార్యకలాపాలు చేస్తూ, అడ్డంగా గ్రామస్తులకు దొరికిపోవడంతో, దేహశుద్ధి చేసి, పోలీసులకు 100 డయల్ చేసిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని..



2లో..

# ముసుగు దొంగ లెవరు

- ప్రభుత్వ భూమి కబ్జాపై ఎవరి హస్తం
- సర్వే నెంబర్ 437 లో 387 ఎకరాల ప్రభుత్వ భూమి
- 90 ఎకరాల భూమి అనధికారికంగా పట్టాలు
- 142 మంది వ్యక్తులు పట్టాలు చేసుకున్న వైనం
- పట్టా చేసుకున్నది కొంత ఆక్రమించుకున్నది ఐదో వంతు భూమి
- పట్టా భూమి తో పాటు,సుమారు 100 ఎకరాల పైన భూమి కబ్జా
- 2010 నుండి ప్రభుత్వ భూమి కబ్జా ప్రారంభం
- వ్యవసాయ భూములు కమర్షియల్ భూములుగా వినియోగం
- ఈ భూ దందాలో ప్రజ ప్రతినిధులు, అధికారులు, భూకబ్జాదారుల పాత్ర
- మందలకోట్ల భూమి కబ్జాతో జిల్లా ప్రజల ఆగ్రహం
- విచారణ చేపట్టిన అధికారులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కొందరు బూబాకసురులతో పాటు ప్రజా ప్రతినిధులు అధికారులు ఏకమై వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అనధికారికంగా పట్టా చేసుకోవడంతోపాటు ధరణిలో ఎక్కించుకొని రైతుబంధు పొందిన విషయం బుట్ట బయలు కావడంతో జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల జిల్లా రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 437 లో 387 ఎకరాల 21 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నది. కాగా గతంలో ఈ ప్రభుత్వ భూమిలో ప్రభుత్వం లీగల్ నిబంధన ప్రకారం సైనిక ఉద్యోగులకు స్వతంత్ర సమరయోధులకు 52 ఎకరాల 16 గుంటల భూమి 49 మంది ..

# అంతు చిక్కని పెద్దపులి జాడ..



2లో..

### అన్వేషిస్తున్న అటవీశాఖ అధికారులు

### భయాందోళనలో పరిసర గ్రామాల ప్రజలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పులి సంచారం కలకలం రేపింది. మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో గ్రామానికి చెందిన గుండు బాబు వ్యవసాయ పొలం వద్ద తన యొక్క ఆవును గుర్తుతెలియని జంతువు తిన్నదని అటవీశాఖ అధికారులకు తెలియజేయగా అధికారులు మరుసటి రోజు అట్టి సంఘటన ప్రాంతంలో సీసీ కెమెరాలు అమర్చినారు. అమర్చిన సీసీ కెమెరాల ఆధారంగా 23వ తేదీ గురువారం రోజున ఆవును చంపింది పెద్దపులి అని సిసి కెమెరాల పుటేజీ ఆధారంగా అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. ఈ అటవీ ప్రాంతంలో సుమారు 4050 సంవత్సరాలు నుండి పెద్దపులి సంచారం లేదని గ్రామాల పెద్ద మనుషుల మాట.

# అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బ్రతుకుతున్నాం ..!

- రాత్రికి రాత్రే ఇండ్లు కూలుస్తున్నారు..
- సింగరేణి భూ నిర్వాసిత బాధితుల ఆవేదన...



8లో..

# కమలాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ బస్సు, టాటా ఏసీ ట్రాలీ ఢీ
- ఒకరు మృతి.... 10 మందికి తీవ్ర గాయాలు
- ఎంజీఎం కు తరలింపు



2లో..

# ముసుగు దొంగ లెవరు

వ్యక్తులకు పంపిణీ చేసి పట్టాలు అందజేశారు. ఈ నేపథ్యంలో ఈ ప్రభుత్వ భూమిపై కొందరు భూ బకాసురులు ఆక్రమించుకోవడానికి కన్నేసి ఇదే అదనుగా కొందరు ప్రజాప్రతినిధులు అధికారులు పక్క ప్లాన్ ప్రకారం ఈ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి పట్టాలు చేసుకుని ధరణిలో ఎక్కించి లక్షల కొద్ది రైతుబంధు రూపాయలు పొందినారు.

ఈ బుక్ కబ్జా వ్యవహారంలో జగిత్యాల జిల్లాలోని బిఆర్ఎస్ బిజెపి, కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు, భూమాకాసురులు, కొందరు పెద్దలు, ఉన్నతాధికారులతో పాటు అధికారులు కూడా ఈ భూభా గోతంలో ఉన్నట్లు సమాచారం. ఈ భూకబ్జా వ్యవహారం 2010 నుండి 2022 సంవత్సరం వరకు జరిగినట్లు తెలిసింది. ఈ భూకబ్జాలో కొందరు ముసుగు దొంగలు వారి అవసరాలను బట్టి వారి బంధువుల పైన బినామీల పైన పట్టాలు చేయించినారు. సర్వే నెంబర్ 437 లో 387 ఎకరాల 21 గుంటల భూమి ఉండగా అందులో 90 ఎకరాల 24 గుంటల భూమి 83 మంది వ్యక్తులు అనధికారికంగా పట్టాలు చేయించుకుని ధరణిలో ఎక్కించుకోవడం గమనార్హం. ఇందులో కొందరు ఇతరులకు విక్రయించడం వారు కొనుగోలు చేయడం చేర్పులు మార్పులు కావడంతో ఇప్పటికీ 142 మంది వ్యక్తులు ఈ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి పట్టాలు చేసుకున్నట్లు రికార్డుల్లో తేలింది. అంతేకాకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం లో నూతనంగా ఏర్పాటు చేసిన ధరణి వ్యవస్థలో లోటుపాట్లను గుర్తించి ధరణిలో భూమిని ఎక్కించడంతో ప్రతి ఒక్కరికి లక్షలలో రైతుబంధు పడ్డది.

ఒక్కొక్క వ్యక్తి అనధికారిగంగ పట్టా చేసుకునీ దాని పక్కనే 8 ఎకరాల వరకు భూమిని ఆక్రమించుకొని హద్దులు ఏర్పాటు చేసుకొని ఇతరులకు అద్దెకివ్వడం వారు కమర్షియల్ గా ఇటుక బట్టీలు అట్టి భూమిని వాడుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు.

జగిత్యాల జిల్లాకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సింగాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని గత సుమారు 12 సంవత్సరాలుగా వారికి అనుకూలమైన వ్యక్తులు, ప్రభుత్వ అధికారులు ఉన్నప్పుడు ఆక్రమించు కోవడం పట్టాలు పొందడం, ధరణిలో నమోదు చేసుకోవడం ఈ ఆహారంలో ఎవరి పాత్ర ఎక్కువగా ఉన్నది సూత్రధారులు ఎవరు ,అధికారుల ప్రజా ప్రతినిధులు భూ బకాసోరులు ఎవరనేది తేలాల్సి ఉంది. వందల కోట్ల విలువైన భూమిని కబ్జా చేసి అనాధికారికంగా పట్టాలు చేసుకోవడంతో పాటు ధరణిలో ఎక్కించుకోవడం లక్షలలో రైతుబంధు పొందడం ఇంత తతంగం జరుగుతున్న ఉన్నతాధికారులు చూసి ఉన్నట్లు వ్యవహరించడం ఎందుకని దీనికి ముఖ్య సూత్రధారి ఎవరు ఈ వ్యవహారాన్ని ఎంతమంది నడిపించారు అధికారుల పాత్ర ఎంతవరకు ఉన్నది అనేది పూర్తి విషయాలు తెలియాలంటే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఈ భూకబ్జా వ్యవహారాన్ని ప్రత్యేక అధికారులతో విచారణ చేపడితే గాని పూర్తి వివరాలు బయటకు వచ్చే అవకాశాలు ఉండవని వెంటనే సంబంధిత అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకొని వందల కోట్ల విలువైన భూమిక అబ్జాతో పాటు రైతుబంధు డబ్బులు పొందిన వ్యక్తుల వద్ద నుండి డబ్బులు వసూలు చేయడంతో పాటు పట్టాలు రద్దుచేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని పరిసర ప్రాంత ప్రజల అవసరానికి వినియోగించడంతోపాటు భూమిలేని నిరుపేద వర్గాలకు భూమిని అందజేయాలని, ప్రభుత్వాన్ని మోసం చేసి ఆక్రమించుకొని పట్టాలు పొంది రైతుబంధు పొందిన వ్యక్తులను భూమి కబ్జాకు సూత్రధారులైన ప్రజాపతినిధులు, అధికారులు భూభాకాసురులను ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### విచారణ చేస్తున్నాం
### చట్టపకారం చర్యలు తీసుకుంటాం..
### ఏరుకొండ శ్రీనివాస్
### జగిత్యాల రూరల్ తాసిల్దార్



జగిత్యాల జిల్లా రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వ భూమి కబ్జా అయిన విషయం వాస్తవమేనని పూర్తి నివేదిక తయారుచేసి జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని భూ అసైన్మెంట్ రూల్స్ ప్రకారం భూమిని కబ్జా చేసి పట్టాలు పొంది రైతుబంధు డబ్బులు తీసుకున్న వ్యక్తుల పై పూర్తి విచారణ చేపట్టి నిజమేనా తేలితే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చట్టపకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.











# అంతు చిక్కని పెద్దపులి జాడ..





### మొదటి పేజి తరువాయి..

ఇది సిర్పూర్ కాగజ్ నగర్ పులుల సంరక్షణ కేంద్రంలోని ఎస్ 12 గా గుర్తించి కొడిమ్యాల మండలంలోని అటవీ ప్రాంత పరిసర గ్రామాలైన కొండాపూర్, బొల్లం చెరువు, దమ్మాయిపేట, నల్లగొండ, సూరంపేట గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొడిమ్యాల అటవీశాఖ అధికారి గులాం మొయినుద్దీన్ సూచించారు. అంతేకాకుండా ఈ అటవీ ప్రాంతం ఈ గ్రామాల వరకే కాకుండా వేములవాడ, చందుర్తి మండలాల్లోని ఫాజుల్ నగర్ చందుర్తి మల్యాల అదేవిధంగా మేడిపల్లి మండలంలోని మోత్కురావుపేట, గోవిందారం, మల్యాల మండలం లోని రాగోజిపేట, ఒడ్యాడ్, గొర్రె గుండం అక్కడినుండి కొండగట్టు వరకు అటవీ ప్రాంతం విస్తరించి ఉన్నందున ఈ ప్రాంతంలో పులి ఎక్కడైనా సంచరించే అవకాశాలున్నాయని సంబంధిత మండలాలకు చెందిన ప్రజలు వ్యవసాయ రైతులు గొర్రెల కాపరులు ఎవరైనా ఉదయం 10 గంటల సమయం నుండి సాయంత్రం ఐదు గంటల లోపు తమ పనులు పూర్తి చేసుకొని సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని తమ పశువులను సురక్షిత ప్రాంతాలలో ఉంచుకోవాలని అటవీశాఖ అధికారులు సూచించారు. 23వ తేదీన కొండాపూర్ లో దాడి చేసిన సంఘటన రోజు నుండి ఇప్పటివరకు పెద్దపులి కదలికలు మళ్లీ కనబడకపోవడంతో ఎక్కువ విస్తీర్ణంతో ఉన్న అటవీ ప్రాంతం కాబట్టి పులిజాడకై అటవీశాఖ అధికారులు తమ సిబ్బందితో అన్వేషణలో నిమగ్నమయ్యారు. ఎవరైనా అడవి జంతువుల వేట కోసం కరెంట్ తీగలు అమరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారి మొయినుద్దీన్ తెలిపారు.

### పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: అటవీ శాఖ అధికారి గులాం మొయినద్దీన్

కొడిమ్యాల అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచరిస్తుందని అటవీ శాఖ పరిధిలోని పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారి గులాం మొయినుద్దిన్ సూచించారు. అటవీ ప్రాంతంలోనికి ప్రజలు ఎవరు వెళ్లకూడదని వ్యవసాయ పొలాల వద్దకి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని గొర్రెల కాపరులు అటవీ ప్రాంతంలో లోపలికి వెళ్లకుండా ఉండాలని తెలిపారు. పెద్దపులి సంచరిస్తున్నందున ఎవరైనా అటవీ జంతువుల వేట కోసం విద్యుత్ తీగలు అమర్చి వన్యప్రాణులకు హాని తలపెట్టిన వారికి వన్యప్రాణి చట్టం 1972 చట్టం ప్రకారం శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.

# కమలాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు – అంబాల గ్రామాల మధ్య ఘోర రోడ్డు





ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు వ్యవసాయ కూలీలతో వెళుతున్న టాటా ఏసీ వాహనం ఢీకొన్న ఘటనలో మోలానా బీ అనే మహిళా కూలీ మృతి చెందగా, పది మంది గాయపడ్డారు. చికిత్స కోసం ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి కూలి పనుల కోసం వచ్చిన హసన్‌పర్తి మండలం చింతగట్టు దగ్గర మునిపల్లి గ్రామానికి చెందిన 20 మంది కూలీలు పనిని ముగించుకుని వారి స్వగ్రామమైన చింతగట్టు మునిపల్లికి టాటా ఏస్ ఏపి 24 టిఏ 9122 నెంబర్ గల వాహనంలో తిరిగి వెళ్తుండగా గూడూరు – అంబాల గ్రామాల మార్గం మధ్యలో హన్మకొండ నుండి కమలాపూర్ వెళ్తున్న ఏపి 29 జడ్ 1508 నెంబర్ గల ఆర్టీసీ బస్సును కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ఎదురుగా వెళ్లి ఢీ కొట్టగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మొత్తం 20 మంది కూలీలు ఉండగా, ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన జరిగిన ప్రదేశానికి సమీపంలో ఉన్న గూడూరు గ్రామానికి చెందిన కొంతమంది యువకులు యాక్సిడెంట్ జరిగిన విషయం తెలియడంతో వెంటనే అక్కడికి చేరుకొని గాయపడిన కూలీలను అంబులెన్స్ ద్వారా గాయపడిన వారందరినీ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ తెలిపారు. కాగా ఎంజిఎం లో చికిత్స పొందుతూ మోలానా బీ అనే మహిళా కూలీ మృతి చెందింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రోడ్డు భద్రత మనందరి బాధ్యత

**పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవల సందర్భంగా పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లిలోని ఐటిఐ కళాశాల విద్యార్థులకు పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.... వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పొందే అవకాశం ఉంటుందని, దీని వల్ల ఆ విద్యార్థి పెరిగి పెద్దయిన తరువాత ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లయితే భవిష్యత్లో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

## అన్నిదానాల కన్న రక్తదానం మహాదానం

**-పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్**

**- హెచ్‌కెఆర్ టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అన్నిదానాల కన్న రక్తదానం మహాదానమని, రక్తదానంతో ప్రాణదాతలవ్వాలని పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ అన్నారు. 36వ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా బసంత్ నగర్ హెచ్‌కెఆర్ టోల్ ప్లాజా ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిత్యం వివిధ రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన ప్రాణదాతలుగా నిలుస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని, రక్తదానంపై అపోహలు వీడాలని సూచించారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు ప్రశంసా పత్రాలతోపాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బసంతనగర్ ఎస్ఐ స్వామి, ఎన్‌హెచ్‌ఎం బ్లడ్ సెంటర్, రెడ్‌క్రాస్ సొసైటీ వెంకటేశ్వర్ రావు, రాజగోపాల్ రావు, హెచ్‌కెఆర్ అండ్ ఫెయిర్‌వేస్ టీం ప్రాజెక్ట్ మెనేజర్ రామకృష్ణ, మెనేజర్ కన్న బాబు, ఎపిఎం, పిఆర్ రాము, హెచ్‌ఆర్ సుజిత, టోల్‌ప్లాజా సిబ్బంది, బసంతనగర్ యువకులున్నారు.

## భార్య ఆత్మహత్య కారకుడైన భర్త రిమాండ్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రానికి చెందిన నీల సాయికిరణ్ తన రెండవ భార్య రమ్య ఆత్మహత్య కారకుడైనందున ఏసిపి శ్రీనివాస్ జీ సిఫారసు మేరకు సోమవారం హుజురాబాద్ కోర్టు కు రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి.... సాయి కిరణ్ తనకు భార్య ఉండగా మాదిగ కులానికి చెందిన మారుపక రమ్య ను ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొద్ది కాలం తర్వాత నీవు కట్నం లేకుండా వచ్చావు... కట్నం తేవాలని శారీరకంగా, మానసికంగా వేధించినందున ఆదివారం అత్త వారింటిలోనే ఆత్మహత్య కు పాల్పడింది. మృతిరాలి బంధువులు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి ఏసిపి సిఫారసు మేరకు రిమాండ్ కు తరలించారు.

## పురుగుల మందు తాగి ఆత్మహత్య

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది .మండలంలోని రహీంఖాన్ పేట గ్రామ పరిధిలో గల ఎర్నార్సు పల్లె కు చెందిన పర్స రాములు (55) సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు . ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడగా సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించే లోపు మార్గ మధ్యలో మరణించాడని సంబందీకులు తెలిపారు . మృతునికి భార్య నర్సవ్వ ,కుమారుడు వంశీ , కూతురు శివాణి ఉన్నారు .మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## అంగన్వాడీ కేంద్రాల పరిశీలన

**- సిడిపిఓ వీరలక్ష్మి**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండల కేంద్రం లోని 10 అంగన్వాడి కేంద్రాలను, నాచుపల్లి గ్రామంలోని ఐదు అంగన్వాడి కేంద్రాలు సిడిపిఓ వీరలక్ష్మి సోమవారం తనిఖీ చేశారు. జిల్లా సంక్షేమ అధికారి సూచనల మేరకు అంగన్వాడీ కేంద్రాలు సొంత భవనాలు, రెంటు భవనాలు రెండు ఫ్రీ భవనాలు లోపల గోడలు, నేల, పైకప్పు, కరెంటు, టాయిలెట్స్ వసతులు ఎలా ఉన్నాయని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ప్రీస్కూల్ కార్యక్రమాలు రిజిస్టర్లు, కేంద్రంలోని సరుకులు తనిఖీ చేశారు. ఈసందర్బంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అంగన్వాడీ సేవలు అందించాలని టీచర్ల కు సూచించారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహానాయకుడు మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం హర్షణీయమని మాదిగ ఎంప్లాయిస్ అసోసియేషన్ కన్వీనర్ సొప్పదండి దుర్గాప్రసాద్ అన్నారు. భారత ప్రభుత్వం మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ సింగరేణి కార్మిక సంఘం నాయకులు, మాదిగ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు తెలంగాణ చౌరస్తా వద్ద డప్పులు కొడుతూ, బాణ సంచా కాల్చి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడకపురం చంద్రమోళి, బాల అంకూస్, కిష్టయ్య, శంకర్, మూకిరి రాజు, సారంగపాణి, శ్రీనివాస్, గొడిశెల రాజేందర్, శివ తదితరులున్నారు.

## మార్కండేయ జయంతి ఉత్సవాల ఆహ్వానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీ బుగ్గారం సంఘం సభ్యులు జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్‌కు అందజేసి నజగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న మార్కండేయ జయంతి సందర్భంగా ఆహ్వాన పత్రిక అందించి అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కు కమిటీ సభ్యులు ఆహ్వానించి సన్మానించారు. అనంతరం పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ గా పదవీ బాధ్యతలు ముగిసిన సందర్భంగా సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని పదవి బాధ్యతలు చేపట్టున్నారు. ఈకార్యక్రమంలో...జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీ సభ్యులు. నాయకులు ఉన్నారు.

## ఘనంగా టిబిజికెఎస్ ఆవిర్భావ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిబిజికెఎస్ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో ఆర్జీ 1 వైస్ ప్రెసిడెంట్ వడ్డెపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి హాజరై జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారంలో టిబిజికెఎస్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని అన్నారు. గుర్తింపు సంఘంగా టిబిజికెఎస్ కార్మికులకు అనేక హక్కులను సాధించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరన్న, అధికార ప్రతినిధి పార్లపల్లి రవి, సీనియర్ నాయకులు కనకం శ్యాంసన్, చల్ల రవీందర్ రెడ్డి, శ్రీనివాసరావు, దూట శేషగిరి, గోపి, పల్లె సురేందర్, వరాల జోసెఫ్, పులిపాక శంకర్, బొగ్గుల సాయి, ప్రసాద్ తదితరులున్నారు.




## ఉరి వేసుకొని వ్యక్తి మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన పురుషోత్తం ప్రభాకర్ ఆదివారం ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు వివరాలు ఇలా ఉన్నాయి ప్రభాకర్ తన భార్యతో గొడవ పడడంతో తన భార్య తల్లి గారింటికి వెళ్లిపోయింది, ఆ తర్వాత పురుషోత్తం ప్రభాకర్ అత్తగారింటికి వెళ్లి తన భార్యను రమ్మని అడగగా ఆమె రాను అని చెప్పింది దానితో మనస్థాపానికి గురై అదే రోజు సాయంత్రం 6 గంటలకు తన ఇంటికి వచ్చి ఇంట్లో వాసం కర్ర కు ఒక ప్లాస్టిక్ కరెంట్ వైర్ తో ఉరివేసుకొని చనిపోయినాడు కుటుంబీకుల. ఫిర్యాద మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

**- ఒకరు మృతి**

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా.... మరో ఇద్దరికి గాయాలయ్యాయి. హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ శివారులో పెద్దగుట్ట సమీపంలో గుర్తు తెలియని వాహనం మోటార్ సైకిల్ ను ఢీకొన్న సంఘటనలో మండలంలోని మాందాడి పల్లి గ్రామానికి చెందిన మామిడాల రవీందర్ రెడ్డి (55) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.... సింగాపూర్ గ్రామ శివారులో పెద్దగుట్ట సమీపంలో కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న హుజురాబాద్ మండలం మాందాడిపల్లి గ్రామానికి చెందిన మామిడాల రవీందర్ రెడ్డి (55) అనే వ్యక్తి శరీరం పై నుండి భారీ వాహనం వెళ్లడంతో శరీరం నుజ్జు నుజ్జు అయి ఆక్కడికక్కడే మృతి చెందారు. కాగా ఈ విషయాన్ని రోడ్డు పై నుండి వెళ్లే వాహనదారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని సంఘటనను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు. కాగా హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. హుజురాబాద్ మండలం రాంపూర్ - జూపాక గ్రామాల మధ్య రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. రంగాపూర్ కు చెందిన మాడవేణి శ్రీనివాస్ మోటార్ సైకిల్ పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న మరొక మోటార్ సైకిల్ వాహనం ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. వెంటనే వారిని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## దాడి కేసు నమోదు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంథని రాజక్కపై దాడి చేసిన అదే గ్రామానికి చెందిన మంథని వంశీపై కేసు నమోదు చేసినట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. రాజక్క కుమార్తె సమ్మక్కతో కలిసి వారి బంధువు అయిన వంశీ ఈ నెల 26న మద్యం సేవించగా, వారిద్దరి మధ్య మాట మాట పెరిగి గొడవకు దారి తీయగా, ఆపేందుకు వెళ్లి రాజక్కపై వంశీ దాడి చేశాడని సమ్మక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంథనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గొల్లపల్లి ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని ఆత్మకూరు గ్రామ శివారులోని ఎర్రకుంట చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్టు ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు.చెరువులో మృతదేహం తేలియాడుతున్న విషయాన్ని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించారు మృతుడి యొక్క వయసు 35 నుంచి 40 సంవత్సరాలు కలిగుంటాడని కాఫీ రంగు నైట్ ప్యాంటు ,ఎరుపు మరియు గోధుమ రంగు డబ్బాలు గల షర్టు ధరించి ఉన్నాడని ఆత్మకూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## గుర్తు తెలియని మృత దేహం లభ్యం

గంగాధర.. ప్రభాతవార్త:

గంగాధర మండలం కురిక్యాల గ్రామ శివారు వరద కాలువ దగ్గర అనుమానస్పద స్థితి లో మృతి చెందిన గుర్తు తెలియని మహిళా మృత దేహం లభ్యంఅయింది. దాదాపు 25నుండి 35సంవత్సరాలు ఉంట్నుదాని. మృతదేహన్ని గుర్తు పట్టినవారు. ఈ క్రింది నెంబర్లుకు 8712670768. 8331940542.సంప్రదించాలని. ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు

# సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తాం

కోరుట్ల, ప్రభాతవార్త :



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు లు అన్నారు. సోమవారం కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన యువజన సంఘం కు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శి, పాలకమండలి సభ్యులు జువ్వాడి నర్సింగ రావు, జువ్వాడి కృష్ణారావు లను కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ గతంలో జువ్వాడి రత్నాకర్ రావు సంఘ నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిధులు మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఆయన ఇచ్చిన నిధులతోనే సంఘ భవనము నిర్మాణము ప్రారంభం జరిగిందని అన్నారు. రత్నాకర్ రావు సంఘ అభివృద్ధికి చేసిన సేవలను తమ సంఘ సభ్యులము మర్చిపోమన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ సంఘానికి సంబంధించిన మిగతా అభివృద్ధి పనుల కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు గోరుమంతల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, కోశాధికారి సామల వేణుగోపాల్, సహాయ కార్యదర్శి కండ్ల మైఖేల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘాల నాయకులు బలిజ రాజారెడ్డి, బద్ది మురళి, మొర్రాడ్ లక్ష్మీనారాయణ, తేలు కంటి శంకరయ్య తదితరులు ఉన్నారు

## ఓల్డ్ పెన్షన్ స్కీంని అమలు చేయాలని వినతి

భీమారం, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యూపీఎస్ ను వ్యతిరేకిస్తూ సోమవారం భోజన విరామ సమయంలో పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ లో చేరొద్దని, ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఓ పి ఎస్ ఇవ్వాలని వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి రాజేందర్ రావు, భీమారం మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తోపాటు భూమయ్య, ప్రశాంత్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ సాఫ్ట్ బాల్ పోటీలకు గోవిందారం పాఠశాల విద్యార్థులు ఎంపిక

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని గోవిందారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నాగమణి , జశ్వంత్, విగ్నేష్ పెద్దపల్లి జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా శీబీనీ సెక్రటరీ లక్ష్మీరామ్ నాయక్ ప్రకటించారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులు మెదక్ జిల్లాలో నిర్వహించే పోటీల్లో పాల్గొన్నారని వ్యాయమ ఉపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అష్ఫాక్ హుస్సేన్, ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కవిత శోభన్, గ్రామ పెద్దలు అభినందించారు.

## మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో నిందితుడికి ఐదు నెలల జైలు శిక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన చిట్టపురం పోషన్న 58 సంవత్సరాలు అనే వ్యక్తి మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికంగా వేధించిన కేసులో నిందితుడికి 5 నెలల జైలు శిక్ష విధిస్తూ జిల్లా జడ్జి శ్రీమతి నీలిమ గారు తీర్పునిచ్చారు.


## మృతుడి కుటుంబానికి పరామర్శ

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండల కేంద్రానికి చెందిన చేరుకూరి లక్ష్మి ఇటీవల ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె కుటుంబాన్ని దొసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం నిత్యవసర వస్తువులు అందజేశారు. ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షులు బక్కూరి నరేష్, ముంజ కిసన్, తేలు నరేష్, చెక్కపల్లి సంజీవ్, చెక్కపల్లి శంకర్, బొమ్మెన ప్రశాంత్, పెద్దిరెడ్డి స్వామి, పతి గౌడ్లున్నారు.

## పలువురిని పరామర్శించిన వేముల సుభాష్

బుగ్గారం ప్రభాతవార్త 27:



జనవరి జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లో ఇటీవల అనారోగ్యం తో మరణించిన దూస దేవయ్య, రాయలింగు హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన చింతపండు పోసన్న ల కుటుంబాలను వేముల సుభాష్ పరామర్శించించారు. మండల వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం జోన్ క్రీడాకారులకు ట్రాక్ సూట్స్ పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



కరీంనగర్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం కాళేశ్వరం జోన్ తరపున ప్రాతినిధ్యం వహించడం కోసం ఎంపికైన క్రీడాకారులకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ట్రాక్ సూట్స్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రీడల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారులు తప్పకుండా నేను మెడల్ సాధిస్తాననే అనే బలమైన నమ్మకం, పట్టుదలతో పోటీలలో పాల్గొనాలని సూచించారు. కాళేశ్వరం జోన్ తరపున రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్‌కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సంపత్ తదితరులున్నారు.

కోరుట్ల వార్త



## ప్రత్యేక అధికారి బాధ్యతల స్వీకరణ

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల మున్సిపల్ పాలక వర్గ పదవీ కాలం గడువు జనవరి 26తో ముగిసినందున ప్రభుత్వం ప్రభుత్వం అడిషనల్ కలెక్టర్లకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. కాగా కోరుట్ల మున్సిపాలిటీలో మున్సిపల్ ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ బి. గౌతమ్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, పలు శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ముందుకు సాగుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేడిపల్లి, ప్రభాతవార్త:



వేములవాడ నియోజకవర్గం లోని మేడిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను చేస్తూ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముందుకు సాగుతున్నారు. ప్రజలు మాకు ఈ అవసరం ఉంది అని చెప్పగానే క్షణం కూడా ఆలోచించకుండా ప్రజల సౌకర్యార్థం కోసం సీసీ రోడ్లు డ్రైనేజీలు సంబంధించిన పనుల మంజూరు చేసి నాయకులకు, ప్రజలకు, కార్యకర్తలకు వాటిని మరింత తొందరగా పనులు పూర్తి చేసేందుకు ఆదేశాలిస్తున్నారు. 24 గంటల్లో ప్రతి గంట ప్రజల కోసమే ఆలోచిస్తామని ప్రజలకు ఏదైతే అవసరము ఉంటాదో దానిని కచ్చితంగా చేసి తీరుతామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాటిస్తున్నారు. మండలంలోని తొంబరావుపేట గ్రామంలో మూడు లక్షల విలువ గల సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## ఎండపల్లి మండల తొలి ఎంపీడీవోగా జక్కుల శ్రీనివాస్ ?

ఎండపల్లి ప్రభాతవార్త:



ఎండపల్లి మండల నూతన మండల అభివృద్ధి అధికారిగా జక్కుల శ్రీనివాస్ ను నియమించినట్లు సమాచారం. ఉమ్మడి వెల్గటూర్ మండల పంచాయతీ అభివృద్ధి అధికారిగా, జిల్లా ఎంపీఓ ల సంఘం అధ్యక్షులుగా, వారి సేవలు మండల ప్రజలకు సుపరిచితమే, కాగా నూతన ఎండపల్లి మండల అభివృద్ధి అధికారిగా తొలి అధికారిగా బాధ్యతలు చేపట్టబోతున్న జక్కుల శ్రీనివాస్ రావడం పట్ల,మండల ప్రజలు అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు,

# ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**-ప్రజావాణి ఫిర్యాదులు 43**
**- జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని ఆడిటో రియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు, కలెక్టర్లు బి,ఎస్ లత గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో,అదనపు కలెక్టర్, బి, ఎస్ లత గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం వర్కర్లకు రూ.10 వేల వేతనం ఇవ్వాలి

**-ప్రతి విద్యార్థికి రూ.25 మెనూ చార్జీలు చెల్లించాలి**
**-మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంగం పద్మ**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



మధ్యాహ్నం భోజనం వంట చేసే వర్కర్లకు ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకుల హామీ మేరకు నెలకు 10 వేల వేతనం ఇవ్వాలని అలాగే మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 25 రూపాయలు మెన్ చార్జీలు చెల్లించాలని, ఇప్పుడు చెల్లిస్తున్న రేట్లతో వంట చేయలేమని మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు సంగం పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల శారదలు అన్నారు ఏ ఐ టీ యు సీ అనుబంధ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన వర్కర్లతో కలిసి జిల్లా అధ్యక్షురాలు సంగం పద్మ, ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల శారద, యూ. రాజు, కె. జగన్,ఏ ఐ టీ యూ సీ నాయకులు జగిత్యాల జిల్లా విద్యాధికారికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పద్మ, శారదలు మాట్లాడుతూ మార్కెట్లో కోడిగుడ్డు ధర 8 రూపాయలుంటే ప్రభుత్వం 5 రూపాయలు చెల్లిస్తుందని ఒక్క కోడిగుడ్డుకు 3 రూపాయలు నష్టంతో మధ్యాహ్న భోజనం వర్కర్లు విద్యార్థులకు అందించలేరని, ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలన్నారు. మార్కెట్ ధరలకనుగుణంగా మెనూ చార్జీలు లేనందున రెండు కూరలతో భోజనం పెట్టలేరని ఆయన పేర్కొన్నారు. వంట కార్మికులను తొలగించకుండా జిఓ జరిచేయాలని వారు డిమాండ్ చేశారు. వంట సందర్భంగా కార్మికులకు జరుగుతున్న ప్రమాదాల కోసం ప్రమాద భీమా సౌకర్యం కల్పించాల న్నారు. అంతకుముందు జిల్లా కలెక్టరెట్ వద్ద మధ్యాహ్నం భోజనం వర్కర్లు, ఏ ఐ టీ యూ సీ నాయకులు కలిసి సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, జిల్లా ఉపాధ్య క్షులు మునుగురి హన్మంత్, భూమేష్, జగిత్యాల జిల్లా ఇంచార్జి వెన్న మహేష్, మధ్యాహ్న భోజనం వంట కార్మికులు శారద, బీ.లక్ష్మి, మల్లేశ్వరి,కె.లక్ష్మి,జరినబేగం , లత, రాధ, అనూష,పద్మ, దేవక్క, హారిక, రజిత, జయశ్రీ, గంగు,కవిత,భాగ్య,లక్ష్మి, తది తరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు పరీక్షలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రోజున డాక్టర్ సౌజన్య గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు గర్భిణీలకు పోషకాహారం రక్తహీనతల పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలను సూచించారు గర్భవతులు తప్పకుండా ప్రతినెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు ఈ సందర్భంగా అవసరమైన వారికి తగు ఆరోగ్య పరీక్షలు సిఫారసు చేశారు.

## టీఎన్జీవిఏ నూతన 2025 సంవత్సరం డైరీ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ నూతన 2025 సంవత్స రం డైరీ జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ జిల్లా సహాయ సంచాలకులు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ చేతుల మీదుగా సోమవారం ఘనంగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవి ఏ అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్ ఉపాధ్యక్షులు గరిగంటి రవి కోశాధికారి గణేష్ కార్యదర్శి నాగేందర్ రెడ్డి టీఎన్జీవో అధ్యక్షులు కేంద్ర సంఘ నాయకులు ఎలిగేటి రవీందర్ రాజ్ కుమార్ ఆనంద్ పర్యవేక్షకులు అశోక్ సీనియర్ అసిస్టెంట్ శైలజ సభ్యులు శ్రీనివాస్ బాబు గంగాధర్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ చైర్‌పర్సన్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



మున్సిపల్ కార్యాలయం ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ కు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన మాజీ మంత్రివర్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ ఎమ్మెల్సీ, పబ్లిక్ కమిషన్ మెంబెర్ , జర్నలిస్ట్ ఆర్.సత్యనారాయణ అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. వారి అకాల మరణం దిగుబంతికి గురిచేసింది. వారు తెలంగాణ మూమెంట్ లో ప్రత్యేకంగా పాల్గొన్నారు జర్నలిస్టుగా, మెదక్ జిల్లా బీఆర్ఎస్ ప్రెసిడెంట్ గా చాలా విశేష కృషి చేశారు. సత్యనారాయణ మృతి పట్ల మాజీ మంత్రులు గోడిశెల రాజేశం గౌడ్ , మాజీ ఎమ్మెల్యే ఆంజనేయులు చైర్మన్ యూసుఫ్ అలీ ఖాన్ తుదితరులు దిగ్భ్రాంతి వ్యకతాం చేసినారు.

# జగిత్యాల వార్త

## సీపీఎస్ రద్దు చేయాలని పీఆర్టియు వినతి

ప్రభాతవార్త, బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ బీర్పూర్ మండల తహసీల్దార్ కు పిఆర్టియు టీఎస్ ప్రతినిధులు సోమవారం వినతి పత్రం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న యుపిఎస్ లో చేరవద్దని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిపెస్టో లో పెట్టినవిధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శిరూప నాగభూషణం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి.భాస్కర్ రెడ్డి, కే.సత్యరాజ్, రాష్ట్ర కార్యదర్శి జూపాక సుదర్శన్, మండల అధ్యక్షులు కుమార్ సంగ, మంజునాథ్, వెంకటేష్, సత్య వంశీ మరియు ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేత

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన ఎస్టిలు ప్రజలు 90 కుటుంబాల వారు కండ్లపల్లి గ్రామంలో నివసిస్తున్నారని ఇప్పటివరకు ప్రభుత్వం నుండి వారికి ఎలాంటి ఇండ్ల పథకం గ్రామంలో మంజూరు కాలేదని తమ చాలా వెనుకబడిన వర్గాలకు చెందిన వారిమని ఉండటానికి ఇల్లు జాగా కూడా లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా తమ వర్గానికి ఈసారైనా మేలు జరుగుతుందని భావిస్తున్నామని ఈసారి ప్రభుత్వం ద్వారా కండ్లపల్లి ఎస్టి కాలనీకి 90 ఇండ్లు,స్థలాలు, మంజూరు చేసే ఇప్పించగలరని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. వీరి సమస్యని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపినట్టు కండపల్లి గ్రామ సర్పంచ్ పర్వతం రవి తెలియజేశారు. తమ సమస్యను తెలుపగానే తక్షణం స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి కండ్లపల్లి గ్రామ మాజి సర్పంచ్ ఎస్టి కుల ప్రజలందరూ ధన్యవాదాలు తెలిపారు.

## సీపీఎస్ రద్దు చేయాలని పీఆర్టియు వినతి

రాయికల్ ప్రభాతవార్త :

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ రాయికల్ తహసీల్దార్ ఎం ఏ ఖయ్యూం కు పిఆర్టియు ప్రతినిధులు సోమవారం వినతి పత్రం సమర్పించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న యుపిఎస్‌లో చేరవద్దని....కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిపెస్టోలో పెట్టినవిధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, రాష్ట్ర కార్యదర్శిలు లక్కడి రాజారెడ్డి అక్కనపెల్లి సతీష్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నావేని మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,మండల కార్యదర్శి సిలివేరి రమేష్,ఉపాధ్యాయులు తరంగిణి గంగ జమున తిరుమల వనిత పద్మజ అరిషియ రవీందర్ మల్లేశం సత్యనారాయణ నాగరాజు సామల్ల గంగాధర్ శ్రీనివాస్ రెడ్డి పారి పెల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గేజిట్ రద్దు చేయాలి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ కు బదులు ప్రవేశపెట్టిన గెజిట్ను వెంటనే రద్దు చేయాలని ఇబ్రహీంపట్నం మండల శాఖ పిఆర్టియు ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రావు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం ఇందిరాగాంధీ చౌరస్తా నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యూని ఫీల్డ్ పెన్షన్స్ స్కీమును ప్రవేశపెట్టింది. దీనిని వ్యతిరేకిస్తూ పి టి ఆర్ యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం మధ్యాహ్న భోజన సమయంలో తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యతిరేక విధానంలో తెలంగాణ ప్రభుత్వం చేరవద్దని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జె అశోక్, రాష్ట్ర బాధ్యులు చిన్నయ్య, జిల్లా కార్యదర్శి శ్రీధర్ కుమార్, రాజేష్, మండల అసోసియేట్ అధ్యక్షులు శివ కళ్యాణ్, మండల కార్యదర్శి లింగన్న, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సౌకర్యాలున్న ఏకైక కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే అన్ని సౌకర్యాలు ఉన్నాయని, అందువల్ల వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులు అధిక సంఖ్యలో తమ కళాశాలలోనే చేరాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అన్నారు.పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజున అడ్మిషన్ల కోసం జరిగిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బస్ పాసులు, ఉపకార వేతనాలు, పోటీ పరీక్షల పరిజ్ఞానం,క్రమశిక్షణ నైపుణ్యాలు,అనుభవం కల ఉపన్యాసకులు, ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం అన్ని అధిక అర్హతలు వంటి అన్ని సౌకర్యాలు కళాశాలలో ఉన్నాయని,అందువల్ల విద్యార్థులు అధిక సంఖ్యలో కళాశాలలో చేరాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.కళాశాలలో బీ.ఏ జనరల్ మరియు బీ.ఏ కంప్యూటర్స్; బీ.కాం కంప్యూటర్ అప్లికేషన్స్ వంటి కోర్సులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య విద్యార్థినీ, విద్యార్థులకు పిలుపునిచ్చారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న మాట్లాడుతూ, విద్యార్థులను అన్ని రంగాలలో ఉన్నత స్థానంలో నిలపడానికి కళాశాల సిబ్బంది శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు.విద్యార్థులు లేకపోతే కళాశాలలకు కళ ఉండదని ఆయన స్పష్టం



చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే విద్యార్థులు చేరాలని,అదే కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల లెక్చరర్లు జగపతి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, నర్సయ్యా, సుదర్శన్, వెంకన్న, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొన్న సుజిత్ రావు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రం లో జరిగే మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ 3వ సీజన్ కు ముఖ్య అతిథిగా హాజరై లీగ్ ను ప్రారంభించిన టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు గారు.అనంతరం జెర్సీ లను ఆవిష్కరణ చేయడం జరిగింది. సుజిత్ రావు గారు మాట్లాడుతూ లీశిలి నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులకు ప్రతేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.యువకుల లో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి ఒక మంచి అవకాశం అని నేను భావిస్తున్నాను.దీనిని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజులలో పెద్ద ప్లాట్ ఫామ్ లో పెద్ద గేమ్స్ లో ఆడాలని ఇలాగే ముందుకు కొనసాగాలని నా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ ప్రీమియం లీగ్ ఆర్గనైజషన్ సభ్యులు మరియు మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,అంతడుపుల నర్సయ్య (మార్కెట్ చైర్మన్ మల్లాపూర్),ఎల్లల జలపతి రెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,ఫిషర్మన్ మండల అధ్యక్షులు రొడ్డ రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి గంధం రాజేశం,మొగిలిపేట వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భైరవేణి శశి గౌడ్,మాజీ ఎంపీటీసీ సింగరపు అశోక్,విళీగి. నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,సందిరెడ్డి శ్రీనివాస్,గోపిడి శ్రీనివాస్,బిట్ల నరేష్,ముద్దం శరత్,జోగినపెల్లి లింగారెడ్డి, యండి జాఫర్,ఇప్పపెల్లి గణేష్,గోపిడి నరేష్,కోటగిరి ఆనంద్ గౌడ్,బైండ్ల శ్రీకాంత్,పవన్,మొగిలి రాజేందర్, యండి సల్మాన్ ఖాన్,శంకర్,యండి షకీల్,వేల్పుల దాస్,బన్నీ,సమీర్ సర్కార్ క్రీడాకారులు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్

మెట్‌పల్లి ప్రభాతవార్త:



మెట్‌పల్లి మున్సిపల్ ప్రత్యేకాధికారిగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ బి. గౌతమ్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి ని మున్సిపల్ కమిషనర్ మోహన్ పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, డి ఈ నాగేశ్వరరావు, ఏఈ తిరుపతి, మీర్జా అజ్మతుల్లా బేగ్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఆర్ఐ అక్షయ్, వెంకటేష్ ,ముజీబ్, టీఎంసీ సోమిడీ శివ ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిఘానేత్రాలతో నేరాల నియంత్రణ

### డిఎస్పీ రాములు

మెట్‌పల్లి ప్రభాతవార్త:

నిఘానేత్రాలతో నేరాలు నియంత్రించవచ్చని,అర్బన్ కాలనీ వాసులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మెట్పల్లి డిఎస్పీ రాములు అన్నారు.పట్టణ పరిదిలోని అర్బన్ కాలనీ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సిఐ నిరంజన్ రెడ్డి తో కలిసి డీఎస్పీ రాములు సోమవారం ప్రారంభించారు.ఇదే స్ఫూర్తితో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని సిఐ నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కిరణ్ కుమార్, నాయకులు బర్ల సాయన్న,ఎండి షాకీర్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన పిఎసిఎస్ చైర్మన్

కథలాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని గంభీర్పూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు పిఎసిఎస్ చైర్మన్ దాసరి గంగాధర్ సోమవారం దుస్తులను పంపిణీ చేశారు కాగా పాఠశాలలో ఆటలాడే 40 మంది విద్యార్థులకు 20వేల విలువగల దుస్తులను పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు

## ట్రస్మా ఆధ్వర్యంలో సీఐకి సన్మానం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



ప్రైవేట్ పాఠశాలల యజమాన్య సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డికి జాతీయ ఇండియన్ పోలీస్ మెడల్ ఎంపికైన సిఐ నిరంజన్ రెడ్డి ఘనంగా ప్రైవేటు పాఠశాలల యజమానియా సంఘం సన్మానించడం జరిగింది వారు అంకితభావంతో పనిచేయడంతో కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయడం అభినందనీయమని వారి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి పట్టణ ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులు పుల్ల ప్రదీప్ గౌడ్ ప్రధాన కార్యదర్శి భూస చంద్రశేఖర్ ఎన్నమనేని రామా రావు వి బి మహర్షి కే రమేష్ బి ప్రసాద్ గౌడ్ రాజ్ కుమార్ ఎలేటి ముత్తయ్య రెడ్డి వైలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రశంసా పత్రం అందుకున్న స్టాఫ్ నర్సుకు సన్మానం

మెట్‌పల్లి ప్రభాతవార్త:



మండలం లోని జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సు సుద్దాల సుజాత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బెజ్జారపు శ్రీనివాస్ పట్టణంలో ని సాయి శ్రీనివాస ఆసుపత్రిలో సోమవారం ఆమెను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది అవుట్ల లక్ష్మణ్,డాక్టర్ హేమంత్ కుమార్, ప్రశాంత్,సాగర్,రాజు, శ్రీనివాస్, మనీషా,దీపిక, నిత్య తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్. ఝు స్వీకరించారు. అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వృద్ధురాలి ఇబ్బందిపై కలెక్టర్ సత్వర స్పందనడవలేక ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధురాలి సమస్యపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తక్షణం స్పందించారు. ఆమెకు వీల్ చైర్ అందజేసి, ఇబ్బందిని దూరం చేశారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన మేరుగు విజయ చాలా రోజులుగా నడవలేక ఇబ్బంది పడుతున్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి వచ్చారు. దరఖాస్తును కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అందజేయడంతో ఆయన వెంటనే స్పందించి వీల్ చైర్ ఇవ్వాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. విజయకు వీల్ చైర్ అందజేశారు. తన సమస్యను సత్వరమే పరిష్కరించి వీల్ చైర్ అందజేసిన కలెక్టర్ కు వృద్ధురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## విద్యతోనే సమాజాభివృద్ధిసాధ్యం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



సమాజము అభివృద్ధి పథములో నడవాలంటే విద్య ఒక్కటే ముఖ్య కారణమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ , జిల్లా కలె క్టర్ సందీప్ కుమార్ ఝ పేర్కొన్నారు . మండల కేంద్రములో నున్న కస్తూర్బా పాఠశాలలో సోమవారం జరిగిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ప్రతిష్టాత్మకమైనటువంటి ఇన్స్టిట్యూట్ అయినా అనకాడమీ ద్వారా ఆన్లైన్లో విద్యార్థులకి ఐఐటి, జేఈ. నీట్, ఫౌండేషన్, యుజీ కోర్సు లను అందించడం కోసం ఏర్పాటుచేసిన వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని తొలిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం అనకాడమీ ద్వారా ఆన్లైన్లో, ఐఐటి, జేఈఈ,నీట్,యు జి ఫౌండేషన్, కోర్సు లని అందించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు . ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాజస్థాన్ కోట, ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాదు లాంటి నగరాలలో లభించే కోచింగ్ ఈ రోజు మన రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వ విద్యాలయమైన కస్తూర్బా గాంధీ విద్యాలయం ఇల్లంతకుంటలలో ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు . ఈ వినూత్న కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ఎంతో శ్రద్ధ తీసుకుని వయ ప్రయాసలకోర్చి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అలాగే ఆన్లైన్లో వస్తున్న వీడియోలను ఆన్లైన్ కంటెంట్ ని మన సిలబస్ తో పోల్చి మన పిల్లలకు అర్థమయ్యేలాగా వివరించారు . తదనంతరం పిల్లలని ప్రశ్నించి వారి నుంచి ఎంత మేరకు విషయం అవగాహన అవుతుంది అనే విషయం కూడా పరిశీలించారు. కేజీబీవీలలో వండిన ఆహార పదార్థాలను మధ్యాహ్న భోజనం భుజించి భోజనాల పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజ్యం , జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి , జి సి డి ఓ పద్మజ , సిడిపిఓ ఉమారాణి , మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా , పాఠశాల ఎస్ ఓ , ఉపాధ్యాయునీలు విద్యార్థులు పాల్గొన్నారు .

## రుణమాఫీ పై ప్రజావాణిలో ఫిర్యాదు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త :



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామ రైతులు రుణమాఫీ చేయాలని కోరుతూ జగిత్యాలలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సోమవారం వినతిపత్రం ఇచ్చారు ఈనెల 27న రైతు భరోసా నిధులు ఖాతాలో జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు కొన్ని నిమిషాల వ్యవధిలో మాట మార్చడం ప్రజల్ని మభ్యపెట్టేందుకు అని రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసా నిధులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చామని రైతు నాయకులు తిరుపతి రెడ్డి తెలిపారు

## మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి క్షీరాభిషేకం

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు . మండల కేంద్రములో ఎం ఆర్ పి ఎస్ మండల కమిటి అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యం లో చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాద్యులు గుండేటి రాజు, జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ ,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భూమయ్య , మండల ఉపాధ్యక్షులు పట్నం మహేందర్, సురేష్, మండల సీనియర్ నాయకులు. దేవదాస్, కాసుపాక రాములు, కాసుపాక శంకర్ ,బడుగు లింగం ,అన్ని గ్రామాల అధ్యక్షులు , కార్యద ర్శులు ,కమిటి సభ్యులు, మాదిగ కుల బంధువులు పాల్గొన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీలలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు అనిల్ పేర్కొన్నారు . జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి సోమవారం ఆయన కర పత్రము ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మంద అనిల్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. మహా సభలను జిల్లాలో విద్యార్థులు మేధావులు ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బట్టి హరికృష్ణ, పున్ని పవన్ కళాశాల విద్యార్థులు అభిషేక్,సన,రుచిత,అక్షయ్,ఉద్దె శ్రీ, త్రిష, మహేశ్వరి,దివ్య,వర్షిణి, శ్రీపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ప్రజావాణిలో వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని పలు సమస్యలపై సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. రామగుండం నగర పాలక సంస్థలోని దాదాపు 60వేల గృహాలకు పైగా ఉన్నపటికీ ప్రతి ఇంటి నుండి 8 శాతం సెస్కు పన్నుల రూపకంగా చెలిస్తున్నారని, కాబట్టి గోదావరిఖనిలో ఎప్పటి నుండో పోరాడుతున్న సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలన్న కనీసం పాలకులు అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఎంతో మంది వివిధ ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లకు వలస పోతున్నారని సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగులకు, విద్యార్థులకు ఉపయోగ పడుతుందని అన్నారు. గోదావరిఖనిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నగర పాలక సంస్థలో పని చేస్తున్న శానిటేషన్ సూపర్ వైజార్లు, వర్క్ ఇన్స్పెక్టర్ల పెండిరగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ర్యాగ్ పిక్కర్స్ కి రూ.15వేల వేతనాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. నగర పాలక సంస్థకు స్పెషల్ ఆఫీసర్గా నియమిత్కులెన కలెక్టర్ సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు.




## పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

వీర్నపల్లి ప్రభాత వార్త:



వీర్నపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గద్దరాశి భగ వంతం అధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పద్మ శ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మాదిగ మాదిగ ఉప కులాలకు 59 కులాలకు వర్గీకరణ కొసం ముప్పై సం రాలుగా పోరాటం చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ అవార్డు అందించారన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రాజేష్, చంద్రయ్య, రాజం, రాజయ్య, కృష్ణ, డేవిడ్, రాజరాం, అశోక్ ఎల్లయ్య, దేవ రాజు ఉన్నారు

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పద్మశ్రీ అవార్డు పొందడాన్ని హర్షిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి సోమవారము పాలాభిషేకం నిర్వహించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 30 సంవత్సరాలుగా మాదిగ ఉపకులాల వర్గీకరణకు పోరాటం చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు దక్కడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బర్కుటం తిరుపతి, సందీప్, నర్సయ్య, మహేందర్, జగన్, తిరుపతి మండల బిజెపి అధ్యక్షులు గంట అశోక్ లతోపాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వలస కార్మికులకు వంట సామాగ్రి వస్తువుల పంపిణీ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్లాజిల్లా కార్గిల్ లేక్ సాయినగర్ లో జరిగిన అగ్ని ప్రమాదములో ఛత్తీస్గఢ్ నుండి బతుకుదెరువు వచ్చిన వలస కార్మికుల 14 కుటుంబాల గుడిసెలు ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమయ్యాయి. రాజన్న సిరిసిల్లా జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విషయం తెలియగానే సభ్యులు స్పందించి బాధితులకు, వంట సామాగ్రి, బ్లాంకెట్స్ దుప్పట్లు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణి చేయడం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం ఛైర్మెన్ నాగుల సత్యనారాయణ , జిల్లా ఛైర్మెన్ రవి, వేణుకుమార్, సెక్రటరీ శివప్రసాద్, క్యాషియర్ బుడిమే శివ ఎక్స గిటివ్ సభ్యులు సంగీతం శ్రీనివాస్ , లక్షినారాయణ రఘు సభ్యులు భాస్కర్ సునీల్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బ్రతుకుతున్నాం ..!

**- రాత్రికి రాత్రే ఇండ్లు కూలుస్తున్నారు**

**- సింగరేణి భూ నిర్వాసిత బాధితుల ఆవేదన...**

రామగిరి ప్రభాతవార్త



సింగరేణి సంస్థ అర్జీ శ్రీ ఏరియా లోని ఓసిపి టు విస్తరణలో భాగంగా లద్నాపూర్ గ్రామాన్ని సింగరేణి తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా 2015 సంవత్సరంలో లద్నాపూర్ గ్రామానికి అవార్డు పాస్ కాగా లద్నాపూర్ లో ఉన్నటువంటి ప్రజలందరినీ సెంటినరీ కాలనీ పరిధిలో వారికి ఆర్.అండ్.ఆర్ ప్యాకేజీ తో పాటు ప్లాట్లు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో ప్యాకేజీ, ఇండ్ల డబ్బులు అందిన వారందరూ కొంతమంది సింగరేణి ఇచ్చినటువంటి ప్లాట్లలో ఇండ్లు కట్టుకోగా మరి కొంతమంది తమ ఇండ్లను ఖాళీ చేసి వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ క్రమంలో సుమారు పదిమందికి సింగరేణి అవార్డు పాస్ చేసిన లిస్టులో ఇండ్లు, పేర్లు లేకపోగా, వారికి ప్యాకేజీ మాత్రమే వచ్చి ఇండ్ల పైసలు రాని కారణంగా వారు లద్నాపూర్ లోని వారి ఇంటిలోనే ఉంటున్నారు. ఈ సందర్భంగా భూ నిర్వాసిత బాధితులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ అవార్డు పాసైన లిస్టులో తమ పేర్లు లేని విషయమై అధికారులను కలిసి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సరైన జవాబు రావడం లేదన్నారు. నష్టపోయిన బాధితులకు సింగరేణి అధికారులు సరైన సమాధానం చెప్పక పోగా, వారి పైనున్న అధికారులకు మాత్రం లద్నాపూర్ గ్రామంలో ఏలాంటి సమస్యలు లేవని తప్పుడు సమాచారం అందించి మాకు అన్యాయం చేస్తున్నారన్నారు. మా సమస్యలకు దొరకకముందే సింగరేణి అధికారులు కనికరం



లేకుండా ఏ మాత్రం మానవతా దృక్పథం కోణంలో చూడకుండా మమ్మల్ని మాకు మేమే బలవంతంగా ఇండ్లు ఖాళీ చేసే లాగా రాత్రికి రాత్రే జెసిబి, దోజర్లతో ఇండ్లు కూలుస్తున్నారని కన్నీటి పర్యంతమవుతున్నారు. దీంతో తాము నిద్రలోనే ఉండంగా తమ ఇండ్లు కూలిపోతాయేమోనని కంటి నిండా కునుకు లేకుండా భయంతో బిక్కుబిక్కుమంటూ మనశ్శాంతిగా పడుకోలేక నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లిస్టులో తమ పేరు లేదు అని సింగరేణి అధికారుల చుట్టూ, ప్రభుత్వ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేదాకా తిరిగిన ఫలితం లేకుండా పోయింది అన్నారు. ఒవైపు కళ్ళముందే తమ చుట్టూ ఇండ్లను కూలుస్తూ మాకు ఎలాంటి ధైర్యం ఇవ్వకుండా మేము ఉండగానే మా ఇంటిని బొందల గడ్డ గా మారుస్తున్నారని కన్నీరు మున్నీరు పెడుతున్నారు. ప్రభుత్వాలు మారిన తమ బాధ ఎవరు అర్థం చేసుకోవట్లేదని, సింగరేణి అధికారులు స్పష్టమైన జవాబు ఇవ్వకుండా రాక్షసుల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మధ్యాహ్నం ఓసిపి టు ఉపరితల గనుల్లో బాంబు బ్లాస్టింగ్ వలన పెద్ద పెద్ద రాళ్లు,మేము ఉంటున్న ఇండ్లపై పడుతున్నాయని, బ్లాస్టింగ్ దెబ్బలకు మా ఇండ్లు బీటలు వారుతున్నాయన్నారు. చీకటి పడిందంటే జెసిబి లతో ,దోజర్లతో ఇండ్లు, గోడలు కూల్చడం మట్టి తవ్వకాలు జరపడం వివరీతమైన శబ్దంలో నిద్రిస్తున్నామని తాము పడుతున్న బాధ మరెవరు పడద్దని మా బాధ వర్ణనాతీతం అని గోడు వెళ్ళబోసుకుంటున్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు, ప్రభుత్వ అధికారులు మా గోడు ఆలకించి మాకు న్యాయం జరిగేలా చూడాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బడికల విజయ శ్రీనివాస్,మేడగోని రాజన్న, రోడ్డ శ్రీనివాస్, పర్వవెన శంకర్, పుల్లెల నవీన్, పుల్లెల రాము ,పుల్లెల లక్ష్మణ్ ,తొట్ల సమ్మయ్య ,తొట్ల మల్లేశ్వరి పాల్గొన్నారు.

# అర్ధరాత్రి.. ఆరుబయట అసాంఘీక కార్యకలాపాలు

**-మాజీ ప్రజాప్రతినిధికి దేహశుద్ధి.. 100కు డయల్.. న-పోలీసుల రంగ ప్రవేశం.. అంత హైడ్రామా..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యంలో నాయకుడు ప్రజలకు ఆదర్శంగా ఉండి, గ్రామాలను, పట్టణాలను అభివృద్ధి దిశలో దిశలో నడిపించవల్సిన ఓ మాజీ ప్రజాప్రతినిధి అర్ధరాత్రి పూట ఆరుబయట అసాంఘీక కార్యకలాపాలు చేస్తూ, అడ్డంగా గ్రామస్తులకు దొరికిపోవడంతో, దేహశుద్ధి చేసి, పోలీసులకు 100 డయల్ చేసిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని ఓ గ్రామపంచాయితీ పరిధిలో చోటు చేసుకుంది. సంఘటన జరిగిన ఆ గ్రామంతో పాటు చుట్టు నాలుగు గ్రామాలలో ప్రజాప్రతినిధికి దేహశుద్ధి వార్త దావనంలా వ్యాపించింది. ఆ రాత్రి ఆ గ్రామ ఆరుబయట చెట్లపొదల్లో ఓ కారును పార్కు చేసి ఉండగా, దొం గలుగా భావిం చిన గ్రామస్తులు సెల్ ఫోన్ల లైటింగ్ సహా కారంతో ఓ చెట్ల పొదల్లో, ముళ్ల తుప్పల్లో కొంత సేపు పడికి మందికి పైగా వెతుకులాట సాగారు. అప్పటికే గ్రామానికి దగ్గరగా ఉన్న ఇండ్లలోకి మహిళ పారిపోగా, ఈ అర్ధరాత్రి ఇక్కడ ఏం చేస్తున్నావు అంటూ..? ఆ



చుట్టుపక్కల చేరిన ప్రజలు రాత్రి 11-12 గంటల మధ్యరాత్రిల్లో ఆ ప్రజాప్రతినిధిని నిలదీసారు. ఆయన పొంతన లేని సమాధానం చెప్పడంతో అంతకు ముందే దొంగలుగా భావించిన గ్రామస్తులు జమ్మికుంట పోలీస్ స్టేషన్ 100కు డయల్ చేసారు. హుటాహుటిన పోలీసులు రంగ ప్రవేశం చేసారు. ఈ విషయం ఆ గ్రామపంచాయితీ పరిధిలో అంత హైడ్రామాగా గడిచింది. అందరికి పోలీసులు సద్దిచెప్పి, రేపు ఉదయం పోలీస్ స్టేషన్‌కు వచ్చి, దరఖాస్తు ఇవ్వమంటూ చెప్పి వెళ్లిపోయారు. ఈ ప్రజాప్రతినిధిని గతంలో కూడా 1-2 సార్లు మహిళల విషయంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గతంలో దేహశుద్ధి చేసిన సంఘటనలు ఉన్నాయి. ఆ ప్రజాప్రతినిధికి ఆర్థిక బలం ఉండడంతో, ఎవ్వైన చేయగలనన్న మితిమీరిన విశ్వాసంతో ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు ఒడిగడుతున్నాడని, ఆయనపై ప్రజాసంఘాలు, పోలీసు ఉన్నతాధికారులు సంపూర్ణ న్యాయ విచారణ జరిపి, గత 10 సంవత్సరాల చరిత్రను పరిశీలించి, చర్యలు తీసుకోవాలని ఆ గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆ మాజీ ప్రజాప్రతినిధి వల్ల ఇప్పటికే అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని, అయిన ఆయన అరచకాలకు అడ్డు అదుపులేకుండా పోతుందని, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ జరిగిన సంఘటనపై ప్రభాతవార్త జమ్మికుంట పోలీసులను ప్రశ్నించగా, తమకు పోలీస్ స్టేషన్‌కు సాయంత్రం దరఖాస్తు వచ్చిందని, పరిశీలిస్తున్నామని తెలిపారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధిని పట్టుకుని దేహశుద్ధి చేసిన సంఘటన హుజురాబాద్ నియోజకవర్గంలో దావానలంలా వ్యాపించడంతో, సామాజిక మాధ్యమాలలో రాత్రి జరిగిన సంఘటన చక్కర్లు కొడుతున్నాయి. పోలీసులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో.. ? వేచిచూడాల్సిందే..

## రూ.2.50లక్షల ఎల్ఓసి మంజూరు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన సాయి చంద్ అనారోగ్య సమస్యతో బాధ పడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరగా, వైద్య ఖర్చులకు ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వైద్య ఖర్చులకు 2.50లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు అయ్యింది. ఎల్ఓసి మంజూరు చేయించి వైద్య ఖర్చులకు ప్రభుత్వ పరంగా సహాయం అందించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సాయి చంద్, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెదిలి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



విద్యార్థులు క్రమశిక్షణతో మెదిలి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి అన్నారు. కొనరావుపేట మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా పోలీస్ సంధ్యారాణి ద్వారా పోలీస్ అక్క ప్రోగ్రాంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మోసాలపై అవగాహన కల్పించారు. 100 డయల్ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఈ దశలో మనం నడిచే మార్గమే మన భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని, విద్యార్థులు సన్మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా పోలీస్ కానిస్టేబుల్ అభిషేక్ ఖాకీ కిడ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ మోసాల గురించి, ఆన్‌లైన్‌లో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించారు. మొబైల్ ఓటిపి, లింకుల ద్వారా జరుగుతున్న మోసాల గురించి వివరించారు. 1930 ప్రాధాన్యతను తెలియజేశారు.

## కోటి రూపాయలతో 24వ వార్డు అభివృద్ధి

**- 5 సంవత్సరాలు నిత్యం ప్రజా సేవలోనే**

**- స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న భారీ మెజారిటీతో గెలిపించిన వార్డు ప్రజలకు రుణ పడి ఉంటాం**

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలోని 24వ వార్డులో ఐదు సంవత్సరాలలో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని ఆ వార్డు కౌన్సెలర్ అన్నారం ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు టికెట్ ఇవ్వకుండా మోసం చేశాయని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన భారీ మెజారిటీతో గెలిపించి ఆదరించినందుకు వార్డు ప్రజలకు రుణపడి ఉంటామని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలకు సేవ చేశామని అన్నారు. రాజకీయంగానే కాకుండా మీ వాడిగా కష్ట సుఖాలు పాల్పంచుకున్న అదృష్టం దొరికిందని అన్నారు. వార్డులో 5 కల్వర్టులను నిర్మించామని అన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, ఇలా ఏ సమస్య లేకుండా నిత్యం ప్రజల్లోనే ఉంటూ వార్డు అభివృద్ధి కృషి చేశామని అన్నారు. ఇన్నేళ్లుగా వార్డు ప్రజలు ఆదరించినందుకు జీవితాంతం రుణ పడి ఉంటామని అన్నారు.

## ఘనంగా హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలో హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. 46వ డివిజన్ కాకతీయ నగర్‌లోని హజ్రత్ తాజుద్దీన్ బాబా దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో దర్బార్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రధాన చౌరస్తా నుండి సందల్ గంధం ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. చౌరస్తా నుండి లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్, తిరుమల్ నగర్, రమేష్ నగర్ మీదుగా ఊరేగింపు కొనసాగించారు. కుల మతాలకు అతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోలాటాలు, నృత్యాలతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం దర్బార్‌లోకి తీసుకోవచ్చు ప్రత్యేక పూజలు ప్రార్థనలు నిర్వహించారు. తదనంతరం అన్నదానం చేపట్టారు. నేడు ఉదయం 8 గంటల నుండి కూల్ పుణ్య్వా వచనం, భజనలు ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందని దర్బార్ నిర్వహకులు నారదాసు సతీష్ రావు తెలిపారు.

# కాంగ్రెస్ హామీలన్నీ బోగస్ మాటలు..

### 400 ఇండ్లు కట్టిస్తే, పోటీ నుండి తప్పుకుంటా.

### మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ బోగస్ మాటలని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మానకొండూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు తో కలిసి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దలెక్కాక విస్మరిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రజలు ఇండ్ల నిర్మాణం కోసం 40 వేల దరఖాస్తులు చేసుకున్నారని, నియోజకవర్గానికి 3500 వందల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇందు గాను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గంలో 400 ఇండ్లు నిర్మాణం చేపడితే రాబోయే రోజుల్లో నేను పోటీగా నిలబడనని సవాల్ విసిరాడు. కెసిఆర్ పదేళ్ల పాలనలో ప్రతి రైతుకు పెట్టుబడి సహాయంగా అందించి వారికి అండగా నిలిచామన్నారు. టిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలు రైతులు ఆనందంగా జీవించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మరోసారి మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకే బూటక మాటలతో కాలయాపన చేయడమే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. ప్రజలు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నేతల మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఆశ కల్పిస్తూ, దరఖాస్తులు చేసుకోవా లంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం 40 వేల మంది, రేషన్ కార్డుల కోసం 20 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకం అమలు చేయాలని లేనియెడల కాంగ్రెస్ నేతలను గ్రామాలలో అడుగుపెట్టనివ్వమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చేస్తున్నామని పబ్లిక్ సిటీ చేసుకోవడమే తప్ప, ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సాధించాలని తెలిపారు. ఈ సమావేశంలో...బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, లింగాల శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, పిట్టల మధు, శాతరాజు యాదగిరి, రామంచ గోపాల్ రెడ్డి, ముద్దసాని శ్రీధర్ రెడ్డి, పున్నం భూమయ్య, గుర్రం కిరణ్, గడ్డం సంపత్, బోద రాజశేఖర్, బాలంకి మల్లేశం, వెంకటస్వామి, రాయి కంటి కిరణ్, ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు...



## బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా వంతడుపుల సంపత్

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన



వంతడ్పుల సంపత్ నియామకమయ్యారు. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు.. మాజీ ఎంఎల్సీ నారదాస్ లక్ష్మణ్ రావు ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని సంపత్ కు అందజేశారు. ఈ సందర్భంగా వంతడ్పుల సంపత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించినందుకు మండల పార్టీ అధ్యక్షులు రావుల రమేష్ ,మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ ఇనుకొండ శైలజ జితేందర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు ఉల్లెంగుల ఏకానందం, పాశం అశోక్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

## డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

మండలం లోని పర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో డ్రగ్స్ పై విద్యార్థులకు చైల్డ్ వెల్ఫేర్ జిల్లా కో ఆర్డినేటర్, తిమ్మాపూర్ ఎక్సైజ్ ఎస్ ఐ భారతి డ్రగ్స్ వలన కలిగే అనార్ధాలు, భవిష్యత్ లో కలిగే పరిణామాలు గురించి, సెల్ ఫోన్ వాడటం, వివిధ ఆప్ ల వల్ల గుట్కా పాన్ మసాల వలన కుటుంబాలకు కలిగే నష్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాన్సియస్నేస్ క్లబ్ విద్యార్థుల బాధ్యతలు వివరించారు. కార్యక్రమం లో ఎస్ ఐ భారతి, సీఆర్పీ నాగరాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, రామగుండం వారి సౌజన్యంతో మండలంలోని ఊటూరు గ్రామంలో సోమవారం ఊటూరు సొసైటీ అధ్యక్షుడు,లయన్స్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ నేత్రవైద్య శిబిరంలో 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 52 మందికి కంటి ఆపరేషన్ ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 17 మందికి బిపి షుగర్ ఉండడం వలన చికిత్స అందించిన అనంతరం కంటి ఆపరేషన్ చేస్తామన్నారు. 35 మందిని లైన్స్ క్లబ్ వారి వాహనంలో కంటి ఆపరేషన్ నిమిత్తం రేకుర్తిలోని కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ వైద్య శిబిరంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం అధ్యక్షులు లయన్ మల్లికార్జున్, జోన్ చైర్మెన్ రాజేందర్, కంటినల్ చార్టర్ డిస్టిక్ గవర్నర్ లయన్స్ చిదుర రమేష్,మీల్స్ ఆన్ వీల్స్ కో ఆర్డినేటర్ రామస్వామి సీనియర్ సభ్యులు వీరేశం, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ పెద్ది విద్యాసాగర్, పిఎంజెఎఫ్, లయన్ ఎలగందుల మునిందర్, లయన్ శరత్ కృష్ణ ముక్కా, లయన్ మయాదం శివకాంత్, లియోన్ బటు వినోద్, లయన్ కొండా రాంబాబు, ప్రసాద్, మెతుకు చైతన్య లయన్ తొడుపునూరి కార్తీక్, మంగల్య, రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: కంటి పరీక్షలు చేయించుకున్న వారితో లైన్స్ క్లబ్ ప్రతినిధులు




కరీంనగర్ వార్త

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:*

ప్రజావాణి లో చేసే ఫిర్యాదులను వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), లక్ష్మికిరణ్ (రెవిన్యూ), ఇతర



ఉన్నత అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణి కి మొత్తం 298 దరఖాస్తులు రాగా ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగర పాలిక సంస్థకు 45, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 18, కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయానికి 13 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భూమి సేకరించాలి.. సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతి మండలంలో కనీసం 10 ఎకరాల భూమిని గుర్తించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు) ఆదేశించారు. ఇందుకు దేవాదాయ శాఖ భూములను పరిగణనలోకి తీసుకోవాలని మండల అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మీ లాగిన్ లో ఉన్న అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో ధ్రువీకరించి కలెక్టర్ కు పంపించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్.. మండలాధికారులను ఆదేశించారు.

## శ్రీ మత్స్య గిరింద్ర స్వామి కళ్యాణ మండపం ప్రారంభించిన ఎమ్మెల్యే

*శంకరపట్నం, ప్రభాతవార్త*

మండలంలోని కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవాలయంను సోమవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు ఆలయ చైర్మన్ శాలువాలతో సన్మానించారు ఆలయ పూజారులు సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ప్రారంభించి ఫిబ్రవరిలో జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి మాయి జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ అధికారిగా ఎంపికైన ఏఈఓ ను ఘనంగా సన్మానించిన గ్రామ ప్రజలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

రైతులకు ఉత్తమ సేవలు అందించిన ఏఈఓ ముక్క మహేందర్ ను 76వ



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను సోమవారం బిజిగిరి షరీఫ్ గ్రామ రైతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మహేందర్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### -- తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ ఎక్కేటి సంజీవరెడ్డి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ స్టేట్ డైరెక్టర్ ఎక్కేటి సంజీవరెడ్డి అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ..... రైతుల పంట పెట్టుబడి సాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిందని ఆయన తెలిపారు. గ్రామ సభలో రైతు భరోసా కింద ఎంపికైన రైతులకు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు ఆయన తెలిపారు. రైతు భరోసా రాణి రైతులు ఆందోళన చెందవద్దని త్వరలో మిగిలిన రైతులకు ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని ఆయన వివరించారు.



## జిల్లా మహిళా డప్పు కళా మండలి అధ్యక్షురాలిగా నక్క జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా భవాని

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఫిబ్రవరి 7 న ఎస్సీ వర్గీకరణ సాధన కై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పుల మహా కళా ప్రదర్శన కరీంనగర్ జిల్లా మహిళా డప్పు కళా మండలి అధ్యక్షురాలిగా నక్క జ్యోతి, కార్యదర్శిగా భవానీ లను రాష్ట్ర కో ఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ ఇంచార్జి రామంచ భరత్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షురాలుగా భాగ్య లక్ష్మి, డప్పు రాధ, దేవునూరి సమ్మక్క, కాసర్ల సంధ్య, శైలజ, సహాయ కార్యదర్శులుగా కళ, కమల, పూలమ్మ, సమ్మక్క, రాజేశ్వరి, సభ్యురాలుగా వజ్రమ్మ, సుగుణ, పావని, స్వరూప, లలిత, పల్లె రమ, మంజుల, కొంకటి రమక్క లను ఎన్నుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళామండలి జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు), కరీంనగర్ జిల్లా కళామండలి ఉపాధ్యక్షులు అంబాల శ్రీరామ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, వీణవంక మండలం కళామండలి అధ్యక్షులు అంబాల మధునయ్య తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద యువకుడికి జైపూర్ కృత్రిమ కాలు అమరిక

### -- ఆలయ పౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి మార్గదర్శకత్వంలో ఏర్పాటైన ఆలయ ఫౌండేషన్ పేద ప్రజలకు అండగా నిలిచి విస్తృత సేవలు అందిస్తుందని ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదే గుణసాగర్ అన్నారు. ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు బుర్ర అరుణ్ గౌడ్ (22) ప్రమాదవశాత్తు తన ఎడమకాలు కోల్పోయి ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో శ్రీ భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో తనకు జైపూర్ ఫుట్ ను అమర్చారు. వారి కుటుంబ సభ్యులు నరహరి ఐఏఎస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

వీణవంక, ప్రభాత వార్త:

మాదిగల ఆరాధ్య దైవం, సామాజిక పరివర్తకుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకు చేసిన సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి గణతంత్ర దినోత్సవం న ఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము చేతుల మీదగా పద్మ శ్రీ అవార్డు ను పొందడాన్ని హర్షిస్తు సోమవారం



వీణవంక మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో పాటు మాదిగలు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాదిగ నేతలు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు అంబాల మదునయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో బలహీన వర్గాల హక్కుల కోసం 30 సంవత్సరాలుగా పోరాడుతున్న కృష్ణ మాదిగ కు పద్మశ్రీ తో సరిపెట్టకుండా తిరిగి కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు కు ఎంపిక చేయాలని కరీంనగర్ జిల్లా పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొడేటి వెంకట్ రాజం, జిల్లా నాయకుడు తునికి సమ్మయ్య, మాజీ సర్పంచ్ లు సారయ్య, రమేష్, ఒడ్డేపల్లి కొమురయ్య, కండె మహేందర్, మహంకాళి శ్రీనివాస్ తో పాటు వివిధ గ్రామాల మాదిగ నేతలు పాల్గొన్నారు.

## ఇండ్ల సమస్యలను పరిష్కరించాలని జర్నలిస్టుల ర్యాలీ

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

తమ ఇండ్ల సమస్యను పరిష్కరించడంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ సోమవారం హుజూరాబాద్ పట్టణంలో జర్నలిస్టులు హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ నవాజ్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ కో కన్వీనర్ కాయిత రాములు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిస్టులుగా ఉన్న తమకు గత ప్రభుత్వం నివేశన స్థలాలను ఇవ్వడంతో తామంతా కేసి క్యాంపులో ఇళ్ల నిర్మాణం చేసుకున్నామని, కానీ దీనిని అడ్డుకోడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. మా సమస్యను పరిష్కరించాలంటే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ల దృష్టికి తీసుకెళ్లామని, అయినప్పటికీ పరిష్కారం కాలేదని అన్నారు. దశలవారీగా తమ సమస్య పరిష్కారం కోసం ఉద్యమిస్తామని అన్నారు. మొదట తహశీల్దార్ కు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ చేసి వినతిపత్రం అందించామని, తరువాత అంబేద్కర్ విగ్రహానికి, ఆర్డీవోకు, అఖిలపక్షంతో కలిసి ఆందోళన తీవ్రతరం చేస్తామని, చివరికి నిరాహార దీక్షలు, ఆమరణ దీక్షలు సైతం చేయడానికి వెనుకాడమని, సమాజానికి ఉపయోగపడే జర్నలిస్టుల సమస్యను తీర్చడంలో ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యం వహించడం దారుణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గడ్డం ధర్మారెడ్డి, కో కన్వీనర్ నిమ్మటూరి సాయి కృష్ణ, సీనియర్ జర్నలిస్టులు టి. ఆంజనేయస్వామి, నరేందర్, భరణి, సునీల్, సత్యరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## వేములవాడ పట్టణ ప్రజలందరికి కృతజ్ఞతలు

### -- రామతీర్థపు మాధవి రాజు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణ సమగ్ర అభివృధే ధ్యేయంగా మా మున్సిపల్ పాలకవర్గం పని చేసిందని తాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పాలకవర్గ పదవి కాలం ముగుస్తున్నందున మా చైర్మన్ ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే చేన్నమనేని రమేష్ బాబు, మాజీ మంత్రి శాసనసభ్యులు కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఈ 5 సంవత్సరాల పదవి కాలంలో మాకు సహకరించిన పాలకవర్గ సభ్యులకు, శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, అధికారులకు అనధికారులకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు, వేములవాడ పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



## సుడా నిధులతో బీసీ హాస్టల్లో హైమాస్ట్ లైట్లు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో సోమవారం సుడా నిధుల ద్వారా ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను మానకొండూర్ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థినుల భద్రత, సౌకర్యార్థం హైమాస్ట్ లైట్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాలుగు లక్షల రూపాయల సుడా నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీంద్ర చారి, మార్కెట్ చైర్మన్ ఒడెలు, కాంగ్రెస్ నాయకులు జీడి శ్యాంసుందర్, కొండ్ర శంకర్, కొండ్ర సురేష్, బుర్ర శ్రీధర్ గౌడ్, ప్రేమ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్ట్ రెండవ దశ పనుల కోసం నేడు ఎన్టీపీసీ జ్యోతినగర్ జడ్పిహెచ్ఎస్‌లో జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కాజిపల్లిలోని ఓ పంక్షన్ హాల్‌లో ప్రజాభిప్రాయ సేకరణ బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సిపి భద్రతారమైన సూచనలు ఇచ్చారు. మొత్తం 785 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏసీపీలు 05, సీఐలు 25, ఎస్ఐలు 48, మహిళా ఎస్సైలు 13, ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్ 58, కానిస్టేబుళ్లు 393, మహిళా కానిస్టేబుళ్లు 145, హోంగార్డ్స్ 62, మహిళా హోంగార్డ్లు 35 మందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిపి తెలిపారు. సమావేశం ప్రాంతం, దయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి అక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు భద్రతాపరమైన సూచనలు ఇచ్చారు. పోలీసు బందోబస్తును సెక్టార్లుగా విభజించి డీఎస్పీ, ఏసీపీలు ఇన్‌ఛార్జిలుగా భారీ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఏసిపిలు, సీఐలు, ఎస్ఐలు బందోబస్త్ హాజరైన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పలు సమస్యలపై ప్రజావాణిలో వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని పలు సమస్యలపై సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. రామగుండం నగర పాలక సంస్థలోని దాదాపు 60వేల గృహాలకు పైగా ఉన్నపటికీ ప్రతి ఇంటి నుండి 8 శాతం సెస్‌కు పన్నుల రూపకంగా చెలిస్తున్నారని, కాబట్టి గోదావరిఖనిలో ఎప్పటి నుండో పోరాడుతున్న సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలన్న కనీసం పాలకులు అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఎంతో మంది వివిధ ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లకు వలస పోతున్నారని సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తే నిరుద్యోగులకు, విద్యార్థులకు ఉపయోగ పడుతుందని అన్నారు. గోదావరిఖనిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నగర పాలక సంస్థలో పని చేస్తున్న శానిటేషన్ సూపర్ వైజర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్ల పెండిరగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ర్యాగ్ పిక్కర్స్‌కి రూ.15వేల వేతనాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. నగర పాలక సంస్థకు స్పెషల్ ఆఫీసర్‌గా నియమిత్తులైన కలెక్టర్ సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు.

## లక్ష విరాళం అందజేసిన వృద్ధురాలు

ప్రభాతవార్త, ఓదెల :



ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బండారి ప్రమీ ల వృద్ధురాలు తన భర్త కీర్తిశేషులు బండారి మల్లేశం జ్ఞాపకార్థంగా గ్రామ సర్పంచ్ ఉసికమల్ల చంద్రమౌళి చేతుల మీదుగా గ్రామంలోని బాల వికాస నీటి శుద్ధీకరణ ప్లాంటు చైర్మన్ ఉప్పుల శ్రీనివాస్ కు లక్ష రూపాయల నగదును అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు రానున్నఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు చల్లని త్రాగునీటిని తన భర్త జ్ఞాపకార్థం అందించడం తనకు భగవంతుడు ఇచ్చిన వరమని వృద్ధురాలు బండారి ప్రమీల తెలిపారు ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ ఆపరేటర్ రేగుల సంపత్, కర్ర శ్రీధర్, బండారి రాములు తదితరులు పాల్గొన్నారు

## పాత పెన్షన్ విధానము అమలు చేయాలని ఎమ్మార్వో కి వినతి పత్రం

ప్రభాత వార్త ఎలిగేడు:

కేంద్ర ప్రభుత్వం ఏకీకృత పెన్షన్ స్కీం యుపిఎస్ అమలు చేయాలని నిర్దేశించినందున రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని సోమవారం పి ఆర్ టి యు టిఎస్ మండల అధ్యక్షుడు మిట్టపల్లి యుగంధర్ ఆధ్వర్యంలో ఎలిగేడు తాసిల్దార్ బషీరుద్దీన్ కు భోజన విరామ సమయంలో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల చంద్రమౌళితోపాటు పి ఆర్ టి యు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## హజరత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు

8 ఇంక్లైన్ కాలనీ ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 19వ డివిజన్ పరిధిలో హజ్రత్ తాజుద్దీన్ బాబా 164వ జన్మదిన వేడుకలను ముజావర్ సిద్ద శంకర్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. డివిజన్లోని పోతన కాలనీలో సందల్ బాబా పల్లకి సేవ బాబా మందిరం వరకు ఊరేగింపుగా భక్తుల కోలాటాలు నృత్యాలతో కులమతాలకు అతీతంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి డివిజన్లో దావత్ నిర్వహించారు. కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు సిద్ద నాగరాజు శ్రావణ్ తదితరులు పర్యవేక్షించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నరసింహా యాదవ్

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రానికి చెందిన మోదుంపల్లి లింగయ్య అనారోగ్యంతో ఇటీవలే మరణించగా,వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి,వారి కుటుంబానికి 5000/ రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన తాజా మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహ యాదవ్ భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటానని,నిరుపేదలకు ఏ కష్టం వచ్చిన తన వంతు సహాయం అందిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి,సోషల్ మీడియా అధ్యక్షులు కొప్పుల శ్రవణ్ కుమార్,కుల సంఘం నాయకులు మొదుంపల్లి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలో హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. 46వ డివిజన్ కాకతీయ నగర్‌లోని హజ్రత్ తాజుద్దీన్ బాబా దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో దర్బార్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రధాన చౌరస్తా నుండి సందల్ గంధం ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. చౌరస్తా నుండి లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్, తిరుమల్ నగర్, రమేష్ నగర్ మీదుగా ఊరేగింపు కొనసాగించారు. కుల మతాలకు అతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోలాటాలు, నృత్యాలతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం దర్బార్‌లోకి తీసుకువచ్చు ప్రత్యేక పూజలు ప్రార్థనలు నిర్వహించారు. తదనంతరం అన్నదానం చేపట్టారు. నేడు ఉదయం 8 గంటల నుండి కూల్ పుణ్యా వచనం, భజనలు ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందని దర్బార్ నిర్వహకులు నారదాసు సతీష్ రావు తెలిపారు.

## మ్యూజిక్ డైరెక్టర్ వెంగికి కృతజ్ఞతలు తెలిపిన భరోసా సంస్థ

ప్రభాత వార్త ఎలిగేడు:




ఎలిగేడు మండల కేంద్రాన్ని చెందిన సినిమా మ్యూజిక్ డైరెక్టర్ సుధాకర్ వేంగి నిర్మత ఈశ్వర్ డైరెక్టర్ సురేష్ ను భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి తాటి పెల్లి సతీష్ బాబులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు హైదరాబాదులో ప్రసాద్ ల్యాబ్ లో జనవరి 31న విడుదల కానున్న రాచరికం సినిమా విజయవంతం కావాలని కోరారు మ్యూజిక్ డైరెక్టర్ గా పనిచేస్తున్న వేంగి సుధాకర్ ఎలిగేడు మండల కళాకారులకు అవకాశం కల్పించడం పై హర్షం వ్యక్తం చేశారు వీరి వెంట హీరో విజయ్ శంకర్ అప్సర రాణి విజయరామరాజు వరుణ్ సందేశ్ జూనియర్ గాయకులు అక్కినపల్లి అభిరాములు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



## ఏఎస్ఐగా పదోన్నతి పొందిన అంజయ్య

సుల్తానాబాద్ ప్రభాతవార్త :



సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ములుకాల అంజయ్య ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనరేట్లో పదోన్నతి పొందిన అంజయ్య సిపి శ్రీనివాస్ చేతుల మీదుగా ఏఎస్ఐ స్టార్సు అంజయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అంజయ్య మాట్లాడుతూ ఏఎస్ఐ గా పదోన్నతి రావడంతో నాపై బాధ్యత మరింతగా పెరిగిందని అన్నారు. పదోన్నతి పొందడం పట్ల పోలీసులు, పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సమష్టిగా కృషి చేస్తే సింగరేణి మరింత పురోభివృద్ధి

**సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



కొత్త తరం ఉద్యోగులు, అధికారులు సమష్టిగా పనిచేస్తేనే సింగరేణి సంస్థ మరింత పురోభివృద్ధి సాధిస్తుందని సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకట య్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలో సంస్థలో నూతనంగా నియమించబడిన ఎక్స్‌టర్నల్ మేనేజ్మెంట్ ట్రైనీ ఇఅండ్ఎం, సిస్టమ్స్, ఐటి ప్రోగ్రామర్, ఐఇ విభాగాలకు చెందిన అభ్యర్థులకు ఇండక్షన్ శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథిగా జీఎం బి.వెంకటయ్య హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఈ శిక్షణలో 34 మందిలో పాల్గొంటున్నట్లు, ఇందులో ఇఅండ్ఎం ట్రైనీలు 23 మంది, 7 గురు ఐటి ప్రోగ్రామర్స్, ఐఇ 6 గురు ఉన్నట్లు తెలిపారు. వీరికి రెండు వారాలపాటు సింగరేణి సంస్థలోని వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఐఇ కార్పొరేట్ వెంకయ్య, డిజీఎం నిమ్ ఎస్‌డీఎం హుస్సైనీ, డిజీఎం సిమ్టార్స్ జీవీఎన్ విజయ్ కుమార్, మేనేజ్మెంట్ ట్రైనీ శిక్షణ తరగతుల వచ్చిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## ప్రజా కళాకారుడు జాకబ్ విగ్రహ ప్రతిష్టాపనకు శంకుస్థాపన

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రజా కళాకారుడు, ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ జాతీయ నాయకులు జాకబ్ విగ్రహ ప్రతిష్టాపనకు సోమవారం గోదావరిఖని న్యూ అశోక్ థియేటర్ ముందు సామూహిక శంకుస్థాపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఇప్టా జాతీయ కౌన్సిల్ సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి ఉప ప్రధాన కార్యదర్శి మద్దె ఎల్లా గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, నాయకులు దీటి బాలరాజు, పి.శ్రీనివాస్, సీనియర్ నాయకులు వేల్పుల నారాయణ, ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, అంబేద్కర్ సంఘం నాయకులు మైస రాజేష్, సాంస్కృతిక కళా విభాగం గాయకురాలు ఈదునూరి పద్మ, టిబిజికెఎస్ నాయకులు మాదాసు రాంమూర్తి, సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజు శంకుస్థాపన చేసి మాట్లాడారు. జాకబ్ విగ్రహం ఏర్పాటుకు రామగుండం నగర పాలక సంస్థ పాలక వర్గాన్ని ఒప్పించి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌కు వారు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ, ట్రేడ్ యూనియన్, ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు ఆరెల్లి పోషం, మాదన మహేష్, గౌతం గోవర్ధన్, కొండ్ర సత్యనారాయణ, దాసరి రామస్వామి, బుర్ర తిరుపతి, ఎం.ఎ.గౌస్, సూర్య, ప్రీతం, సన్నీ మోహిద్, ఖాజా మహ్మద్, జనగామ రాజనర్సు, కనకం శ్యాంసన్, పర్లపెల్లి రవి, పులి మోహన్, దయా నర్సింగ్, మాటేటి శంకర్, బోడకుంట కనకయ్య, ఏఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

# సాధించాలనే పట్టుదల ఉంటే విజయం బానిస అవుతుంది

**అపజయాలు విజయానికి నాంది పలుకుతాయి ..**

**అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బెస్తపు ప్రభాకర్**

**చొప్పదండి ప్రభాత వార్త** విద్యార్థులకు సాధించాలని పట్టుదల ఉంటే విజయం బానిస అవుతుందని ఎస్ ఆర్ ఆర్ పీజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బెస్తపు ప్రభాకర్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణం లోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో ప్రిన్సిపల్ స్వాతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విద్యార్థులు లక్ష్య సాధన అనే అంశంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా హాజరై మాటాడారు విద్యార్థులు ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ముందుకు వెళితే విద్యా రంగంలో రాణించే అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గడిచిన కాలం తిరిగి రాదని గుర్తు చేశారు గణితము సైన్సు సోషల్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యారంగంలో ఏ విధంగా రాణించాలని అంశాలపై అవగాహన కల్పించారు విద్యార్థులు ఎంపిక చేసుకున్న అంశము సైన్స్ అయిన ఆర్ట్స్ అయినా దానిపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు నేటి పోటీ ప్రపంచంలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలనగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు విద్యార్థి దశ నుండే పుస్తక పఠనంపై ఎక్కువ



శ్రద్ధ వహించాలని అన్నారు చదువుకోవాలని జిజ్ఞాస కలిగి ఉంటే తప్పకుండా విజయ అవకాశాలు కలుగుతాయని తెలిపారు తాను చిన్ననాడు ఎదుర్కొన్న సంఘటనలను విద్యార్థులకు వివరించారు పోటీ పరీక్షల్లో ఏ విధంగా రాణించాలనే విషయాలను విద్యార్థులకు తెలిపారు విద్యార్థులు ఎదిగినప్పుడు జీవితంలో స్థిరపడినప్పుడు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఆనందం కలుగుతుందని అన్నారు వారికి ఇవ్వాలని విద్యార్థులను కోరారు ఈ సందర్భంగా గురుకుల సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్ స్వాతి వైస్ ప్రిన్సిపాల్ పద్మజ రత్న రాణి అలివేలుపలువురు గురుకుల సిబ్బంది పాల్గొన్నారు

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గోలి విజయశ్రీ..

**సావిత్రిబాయి పూలే జాతీయ ప్రతిభ పురస్కారానికి ఎంపిక ..**

**విద్య రంగం అనాధ పిల్లలకు అందించిన సేవలకు గుర్తింపు**


**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విశిష్ట సేవలను అందిస్తున్న గోలి విజయశ్రీ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు ఈ మేరకు దక్షణాది రాష్ట్రాల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు ఉపాధ్యాయ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లో నిర్వహించిన వేడుకల్లో సావిత్రి బాయి పూలే జాతీయ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు విజయవాడకు చెందినగోలి సుందర్ రావు రాజ్యలక్ష్మి దంపతులకు గోలి విజయశ్రీ జన్మించారు విద్యాభ్యాసం అనంతరం సిస్టర్ గా శిక్షణ పొందారు 1989 నుండి 1997 వరకు శిక్షణ పొంది 97లో శిక్షణ పూర్తి చేసుకొని ఎం ఎస్ ఎం ఎం గా మారారు 27 సంవత్సరాలు విద్యారంగానికి అనాధ పిల్లలకు సేవలను స్వచ్ఛందంగా అందించారు క్రిస్టియన్ పాఠశాలల్లో విధులను నిర్వర్తించారు భీమవరం జంగారెడ్డిగూడెం తణుకు ఖమ్మం వరంగల్ మంచిర్యాల నల్గొండ బొల్లారం ముంబై కేరళ అమెరికా తదితర ప్రాంతాలలోని విద్యాసంస్థలలో సేవలను అందించారు ప్రస్తుతం మండల పరిధిలోని భూపాలపట్నం లోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా




తమ విశిష్ట సేవలను అందిస్తున్నారు గోలి విజయలక్ష్మి విద్యారంగానికి అనాధ పిల్లలకు అందించిన సేవలను గుర్తించిన దక్షిణాది రాష్ట్రాల ఉపాధ్యాయ అసోసియేషన్ విజయశ్రీని జాతీయ ఉత్త ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేసి ఘనంగా సన్మానించి సావిత్రిబాయి జాతీయ స్థాయి పురస్కారాన్ని అందించారు ఈ సందర్భంగా గోలి విజయశ్రీ మాట్లాడుతూ ఈ పురస్కారంతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి దాగి ఉందని తెలిపారు పాఠశాల ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ జాతీయస్థాయి అవార్డు వచ్చిన సందర్భంగా గోలి విజయ శ్రీ ప్రత్యేకంగా అభినందించారు పాఠశాల ఉపాధ్యాయ వర్గము కూడా అభినందించారు

# లబ్ధిదారులు ఎంపికలో మభ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

చొప్పదండి ప్రభాతవార్త



ఈరోజు భారతీయ జనతా పార్టీ చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ లలో భాగంగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామం లోని ఆరు గ్యారంటీల భాగంలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా రైతు భరోసా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సందర్భంగా లబ్ధిదారుల ఎంపిక భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరు చేసిన లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం ఆయా శాఖల మంత్రుల సంతకాలు మరియు అధికారుల సంతకం లేకుండా మంజూరు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిధని మిగతా గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తారో లేదో అని ఆందోళనతో ప్రజలు ఉన్నారని గ్రామ సభలలో ఇందిరమ్మ ఇండ్ల అర్హత కలిగిన పేర్లను మాత్రమే చదివి ఎంపిక చేయకుండా వదిలేశారని అసలు ఎంపిక చేస్తారా లేదా అర్హత లిస్టులో ఉన్న పేర్లకు అందరికీ ఇస్తారా ప్రజలకు తెలపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి తోట కోటేష్ గొల్ల సునంద గట్టయ్య మాజీ సర్పంచ్ గుంట రవి బిజెపి నాయకులు సింగిరెడ్డి భూమారెడ్డి నరసింహారెడ్డి మొగిలి సారయ్య దొంతి సారాపు సంపత్ ఎడ్ల సురేష తాటికొండ కుమార్ కాదసి అఖిల్ ఒళ్లజీ వెంకటేష్ వెంకటరమణారెడ్డి మేకల రాము వేణుగోపాల్ రావు పాల్గొన్నారు

## కూలీ రేట్లు పెంచకుంటే మార్కెట్‌ను స్తంభింపజేస్తాం

**గోదావరిఖని, ప్రభాతవార్త.** గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచకుండా హోల్ సేల్ వ్యాపారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే వారికి కూలీ రేట్లు పెంచకపోతే కూరగాయల మార్కెట్‌ను స్తంబింపజేస్తామని ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు మడ్డి ఎల్లా గౌడ్ హెచ్చరించారు. సోమవారం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో ఆయన సందర్శించి హమాలీ వర్కర్స్‌తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోదావరిఖని కూరగాయల మార్కెట్‌తో ఇతర మార్కెట్‌లో ఉన్న కూలీ రేట్లు పోల్చవద్దని, ఎక్కడి మార్కెట్‌కు అక్కడే సౌకర్యం బట్టి కూలీ రేట్లు ఉంటాయని, అది గమనించకుండా కూలీ రేట్లు పెంచేది లేదని మొండికేయడం సరైంది కాదని ఆయన హోల్ సేల్ వ్యాపారులకు సూచించారు. ఇప్పటికైనా హోల్ సేల్ వ్యాపారులు భేషజాలకు పోకుండా హమాలీలకు న్యాయంగా దక్కాల్సిన కూలీ రేట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో మార్కెట్‌ను స్తంబింపజేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్, గోదావరిఖని కూరగాయల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్, నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానిమియా, గాలి పెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## నిరుపేద కుటుంబాలకు గామా చేయూత

చొప్పదండి ప్రభాతవార్త



గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈఓ దుర్గ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా లో భాగంగా ఈ రోజు చొప్పదండిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పాల్ గారు మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి గారి ఆధ్వర్యంలో 130 కుటుంబాలకు 1000 రూపాయల చొప్పున పంపిణీ చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పేరుమండ్ల గంగయ్య గౌడు,ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్,సురేష్,రాకేష్, ఎం సి ఓఅనుమల్ల రాజశేఖర్,దూసకైలాసపతి, ఎలిగేటి వెంకటేశం,సిరిపురం ఆంజనేయులు, వల్లాల సాయి కృష్ణ, ఇప్పనపల్లి రాజేశం, అనుమల్ల రమణ, సిరిపురం లింగమూర్తి, కళ్యాణం శ్రీనివాస్ వల్లాల వినయ్ కుమార్ లబ్ధిదారులు పాల్గొన్నారు

## స్వదేశానికి మృతదేహం రప్పించాలని బండి సంజయ్ ను కోరిన నాయకులు

మల్యాల, ప్రభాతవార్త

ఇటీవల దుబాయిలో ఆత్మహత్య చేసుకున్న మల్యాల మండల కేంద్రానికి చెందిన భోగా సాయి మృతదేహాన్ని స్వగ్రామమైన మల్యాల కు పంపించు చర్యలు తీసుకోవాలని మల్యాల మండల మాజీ బీజేపీ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ కుమార్, పద్మశాలి సంఘం నాయకులు వడ్డేపల్లి శశాంక్, లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కోరారు, ఈ మేరకు సోమవారం మృతుడు కి సంబంధించిన వివరాలుతోపాటు, అక్కడ కంపెనీ మృతదేహాన్ని స్వగ్రామానికి పంపించేందుకు జరుగుతున్న నిర్లక్ష్యంపై కేంద్ర సహాయ మంత్రికి వివరించారు, కాగా ఈ విషయమై స్వదేశానికి మృత దేహాన్ని తెప్పించేందుకు చర్యలు కేంద్రమంత్రి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వారు తెలిపారు

## ఉత్తమ బ్యాంకు మేనేజర్ గా సాంబారి శ్రీకాంత్



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణానికి చెందిన ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్ సాంబార్ శ్రీకాంత్ ఉత్తమ మేనేజర్ గా అవార్డును ప్రశంస పత్రంలో అందుకున్నారు ఈ మేరకు సాంబార్ శ్రీకాంత్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ గా విధులను నిర్వర్తిస్తున్నారు వినియోగదారులకు అత్యుత్తమ సేవలను అందించినందుకు ఆయన సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పలువురు ప్రజాప్రతినిధులు మెంబర్ తో పాటు ప్రశంస పత్రాన్ని బహుకరించి అభినందించారు ఈ సందర్భంగా చొప్పదండి పట్టణానికి చెందిన పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు

## ప్రధాని సమక్షంలో జరిగే పరీక్ష పే చర్చకు ఎంపికైన సుద్దాల విద్యార్థి

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో నిర్వహించే పరీక్షా పే చర్చ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలానికి చెందిన విద్యార్థి ఎంపికయ్యారు. మండలంలోని సుద్దాల గ్రామం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి అలువాల సాయి తేజను ప్రధాని సమక్షంలో జరిగే పరీక్షా పే చర్చా కార్యక్రమానికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఎంపిక చేసింది. ప్రధానిని పరీక్ష పే చర్చ కార్యక్రమంలో ప్రశ్నలు అడిగేందుకు విద్యార్థిచే వీడియో రికార్డ్ చేసింది. వీడియో రికార్డింగ్ దేశ వ్యాప్తంగా పదివేల మంది విద్యార్థులకు నిర్వహించారు. అందులో సాయితేజ కఠిన వీడియో రికార్డింగ్ పరీక్షల్లో నెగ్గి ప్రధానితో ప్రత్యక్ష సంభాషణ చేసేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక అయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థి సాయి తేజను జిల్లా విద్యా శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం మొత్తానికి అపారమైన శోభను, గర్వాన్ని తెచ్చి పెట్టాడని విద్యార్థిని అభినందించారు.

సాయితేజ, ఆంగ్ల ఉపాధ్యాయుడు గంగాధర్ ఈ నెల 25 నుంచి 29 వరకు తమ అతిథిగా ఉండాల్సిందిగా విద్యా మంత్రిత్వ శాఖ ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సాయి తేజ మాట్లాడుతూ తనకు ఈ సదావకాశం దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## నిరుపేద ముస్లిం యువతి వివాహానికి ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని శివాజీ నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబం కీ శే మహ్మద్ సుబహాన్ కూతురు మహ్మద్ రిజ్వానా వివాహానికి ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. సోమవారం ఆర్గనైజేషన్ అధ్యక్షులు షేక్ హాజీ అలీ ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆర్గనైజేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలో అందరూ పాల్గొని చేయూత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు మీర్ జాకీర్ అలీ, షేక్ బాజీ, సయ్యద్ జానీ, మహ్మద్ ఖాసీం, రియాజ్ బేగ్, మహ్మద్ మున్వర్, హుస్సేన్ చిస్తి, ముబీన్, మీర్ ఫయాజ్ అలీ, సయ్యద్ మొయిన్, జహీర్, షఫి, నయీం, తాజ్, రహ్మత్, జీషాన్, బాబా, అల్మారి తాజ్, చోటు, అన్వర్, నిసార్, ఆఫ్రిద్, అబుబాకర్, టిప్పు సుల్తాన్, సోహెల్, అజార్, పురాన్ తదితరులున్నారు.

## రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి మహేష్

ఎండపల్లి ప్రభాత వార్త ,

మండలంలోని రైతులు రైతు భరోసా పథకానికి ఈ సంవత్సరం 1 జనవరి 2025 వరకు, కొత్తగా వచ్చిన పట్టాదారు పుస్తకం గల రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి మహేష్ విస్తరణ అధికారులు,సందీప్,మోనిక, లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. దీనికిగాను రైతులు పాస్ బుక్ లేదా డిజిటల్ సంతకమైన జిరాక్స్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంక్ సేవింగ్ ఖాతా జిరాక్స్ పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారం ను వ్యవసాయ అధికారికి గాని లేదా క్లస్టర్ లోని వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని సమర్పించాలని,అలాగే ఇంతకముందు రైతుబంధు పడే రైతులు ఎలాంటి అప్లికేషన్ చేసుకోవడం అవసరం లేదనీ వారు తెలిపారు

## వాహనదారులు ఎలిమెంట్

## ధరించుకొని వాహనాలు నడపాలి

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సై ప్రవీణ్ కుమార్ ఏర్పాటుచేసి న రోడ్డు భద్రతపై పోలీసులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ద్విచక్రవనదారులకు,ఆటో డ్రైవర్లకు స్థానికులకు ఎస్ ఐ ప్రవీణ్ కుమార్. ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూవాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది ఆటోడ్రైవర్లు వాహనదారులు పెద్దలు పాల్గొన్నారు..

## ఘనంగా హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. 46వ డివిజన్ కాకతీయ నగర్‌లోని హజ్రత్ తాజుద్దీన్ బాబా దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో దర్బార్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రధాన చౌరస్తా నుండి సందల్ గంధం ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. చౌరస్తా నుండి లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్, తిరుమల్ నగర్, రమేష్ నగర్ మీదుగా ఊరేగింపు కొనసాగించారు. కుల మతాలకు అతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోలాటాలు, నృత్యాలతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం దర్బార్‌లోకి తీసుకోవచ్చు ప్రత్యేక పూజలు ప్రార్థనలు నిర్వహించారు. తదనంతరం అన్నదానం చేపట్టారు. నేడు ఉదయం 8 గంటల నుండి కూల్ పుణ్యా వచనం, భజనలు ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందని దర్బార్ నిర్వహకులు నారదాసు సతీష్ రావు తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండాలి

### రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పిన్నింటి రాంరెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



రెడ్డి కులస్తుల సమస్యల పరిష్కారం కోసం కులబాంధవులు ఐక్యంగా ఉండాలని కాలనీ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పిన్నింటి రాంరెడ్డి పిలుపునిచ్చారు. కాలనీలోని సంఘ కార్యాలయంలో నూతన కార్యవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, ప్రతికార్యక్రమంలో విధిగా ప్రతి సభ్యుడు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చల్లా అశోక్ రెడ్డి, సలహాదారులు బెల్లంకొండ విజేందర్ రెడ్డి, మందల కిషన్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యక్షులు పోగుల వీరారెడ్డి, ఉపాధ్యక్షులు బండ రమేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ముద్దసాని సంధ్యారెడ్డి, ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి మంజూల, ఉపాధ్యక్షురాలు పదిర లత, తుమ్మేటి లత, మంద మంజూల రెడ్డి, యూత్ అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీధర్ రెడ్డి, కోశాధికారి నరేందర్ రెడ్డి, సభ్యులు నల్ల మచ్చారెడ్డి, రమణా రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

## ఆదిత్య సూపర్ మార్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, జనవరి 27, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన మల్లంపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదిత్య సూపర్ మార్ట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించి పలువురి మన్ననలను పొందాలన్నారు. అనంతరం వారు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, నర్సంపేట సొసైటి చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




## యుజిసి ముసాయిదా నిబంధనలు తక్షణమే రద్దు చేయాలి

### ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

గోదావరిఖని, ప్రభాతవార్త.



విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే యుజిసి ముసాయిదా నిబంధనలు తక్షణమే రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తికి విఘాతం కలిగించే యుజిసి గైడ్‌లైన్స్‌ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లా సమితి ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల ముందు సోమవారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైదాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులు లాభదాయక సాధనగా హిందుత్వ ప్రచార సాధనలాగా మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉన్నత విద్యను వాడుకునేందుకు విద్య వేత్తలు, విద్యార్థులు యుజిసి ముసాయిదా మార్గదర్శకాలకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి విద్యార్థులు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్, రామగుండం నగర కార్యదర్శి ఎల్కపెల్లి సురేష్, నగర అధ్యక్షుడు మాతంగి సాగర్, సంజయ్ తదితరులున్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నరసింహా యాదవ్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రానికి చెందిన మోదుంపల్లి లింగయ్య అనారోగ్యంతో ఇటీవలే మరణించగా,వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి,వారి కుటుంబానికి 5000/ రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన తాజా మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహా యాదవ్ భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటానని,నిరుపేదలకు ఏ కష్టం వచ్చిన తన వంతు సహాయం అందిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి,సోషల్ మీడియా అధ్యక్షులు కొప్పుల శ్రవణ్ కుమార్,కుల సంఘం నాయకులు మొదుంపల్లి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రతిరోజు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే విషయంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, సంగన బట్ల సంతోషి, జక్కు పద్మ, జరిగే అరుణలు సోమవారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన లక్ష్మణ్ కుమార్ సదరు కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే వీరిని సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు అన్నారు. ధర్మపురి పట్టణ అభివృద్ధి కోసం ఇటీవలే రూ. 15 నిధులతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించుకోవడం జరిగిందని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ధర్మపురి క్షేత్రంలో తాగు నీటి సమస్య ఏర్పడిందని, నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు ఆయన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్ ,చీపిరిశెట్టి రాజేష్, గాజు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ సింగరేణి అధికారికి ఆత్మీయ సన్మానం

రామగిరి ప్రభాతవార్త:



ఇటీవల సింగరేణి సంస్థలో పదవి కాలం పూర్తి చేసుకొని పదవి విరమణ పొందిన డివైఎస్ఇ నందమూరి రామకృష్ణ ను కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్స్ మాట్లాడుతూ ఆర్ జి త్రీ ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్లో డివైఎస్ఈ గా విధులు నిర్వహిస్తూ సింగరేణి సంస్థకు సేవలు అందిస్తూనే, కార్మికులు వారి కుటుంబాలు కూడా బాగుండాలనే ఉద్దేశంతో కరోనా సమయంలో ఉత్తమ సేవలు అందించారని అన్నారు. ఓసి 1 లో కూడా పనిచేసిన రామకృష్ణ బాధ్యతతో విధులను నిర్వహిస్తూ కార్మికుల పరంగా, అధికారులతోటి ఎంతో నేర్పరితంగా ఓర్పుతో, పలువురికి ఆదర్శంగా పని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్స్, జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సాయం

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం బేగంపేటలోని కలువల శంకరయ్య కుటుంబానికి



స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ ఇరవై ఐదు కేజీల బియ్యం నిత్యవసర వస్తువులను అందజేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ఎస్సీ కాలనీని సందర్శించగా శంకరయ్య అనారోగ్య పరిస్థితిని కాలనీవాసులు వివరించడంతో వారికి నిత్యవసర వస్తువులను అందజేసినట్లు దాసరి శివ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల సంజీవ్ ,ఊదరి కుమార్, గర్రెపల్లి ప్రశాంత్ ,మాతంగి కుమార్ ,రాజు, సంజీవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ అనారోగ్యంతో మృతి

**-- బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన మానాల వెంకటమ్మ (50) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా బాధిత కుటుంబానికి ఐసిడిఎస్ శాఖ తరపున నగదు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ శాఖ తరపున బాధిత కుటుంబానికి 20వేల రూపాయల చెక్కు ఇవ్వడం జరిగిందన్నారు. 26 సంవత్సరాలుగా కలిసి పనిచేస్తున్నందున అంగన్వాడీ టీచర్లు కూడా మరో ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారని ఆమె తెలిపారు. కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలిపినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు బొమ్మన పద్మ, వజ్రమ్మ, వసంత తదితరులు ఉన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**- తహశీల్దార్కు పిఆర్టియు వినతి**

ముత్తారం, ప్రభాతవార్త.



సిపిఎస్ను రద్దు చేసి పాత పద్ధతిలో పెన్షన్ విధానాన్ని అమలు చేయలని కోరుతూ పిఆర్టియు ముత్తారం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ సుమన్కు పిఆర్టియు నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగులకు నష్టం వాటిల్లుతుందని, సిపిఎస్ నుంచి గతంలో మాదిరిగా యుపిఎస్ విధానంలోనే పెన్షన్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి సత్తయ్య, మండల అధ్యక్షుడు మారెల్లి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ చొప్పరి తిరుపతి, ఉపాధ్యాయులు ఎస్. శ్రీధర్, ఎస్. తిరుపతి, ఎం. సతీష్ తదితరులున్నారు.

## ముత్తారం ఎంఇఓను విధుల నుంచి తొలగించాలి

**- డిఇఓకు ఫిర్యాదు**

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల ఎంఇఓ, అడవీ శ్రీరాంపూర్ హెచ్ఎం ఇరుగురాళ్ల ఓదెలును విధుల నుంచి తొలగించాలని జిల్లా విద్యాధికారికి కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య సోమవారం ఫిర్యాదు చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వంకు వ్యతిరేకంగా ముత్తారం ఎంఇఓ, హెచ్ఎం ఇరుగురాళ్ల ఓదెలు మాట్లాడారని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్బాబు చొరవతో పాఠశాలలో అభివృద్ధి జరగలేదని, అది అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చిగురు స్రవంతిచే మారు ్ర జరిగిందని అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా లింగార్చన

ధర్మపురి ప్రభాతవార్త:



మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అర్చకులు, వేద పండితులు మహా లింగార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి రుద్ర నమకం, చమకం , మన్య సూక్తం ,లక్ష్మీ సూక్తం తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాలింగార్చన కార్యక్రమం నిర్వహించారు.

# మంథని వార్త



## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**-ఉషా డిప్యూటీ మేనేజర్ రాజ్ కుమార్**

మంథని ప్రభాతవార్త:



మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఉషా ఇంటర్నేషనల్ కంపెనీ సౌత్ ఇండియా డిప్యూటీ మేనేజర్ టి రాజ్ కుమార్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఉషా ఇంటర్నేషనల్ కంపెని, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉషా కంపెనీ సి.ఎస్.ఆర్ ప్రోగ్రాం ద్వారా 13 లక్షల మంది మహిళలకు కుట్టు శిక్షణ నేర్పించి ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశామని ఎంతోమంది కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఇంట్లో ఉండి ఉపాధి పొందుతూ అనేకులకు ఉపాధి కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మహిళలు ఎం.ఎస్.ఎం.ఈ రిజిస్ట్రేషన్ పొంది ముద్ర లోన్లు అందుకొని పారిశ్రామికవేత్తలు ఎదగాలని ఆయన కోరారు. మంథనిలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రంలో 15 మందికి శిక్షణ ఇప్పించి ధ్రువీకరణ పత్రం తో పాటు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అధ్యక్షత వహించగా డాక్టర్ వల్లూరి ప్రభాకర్, మేకల మల్లేశం, ఎంకే జోసఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, అజ్మీరా దయారాజ్, దూడ మహేష్, గద్దల రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## లద్నాపూర్ గ్రామ భూనిర్వాసితులు వెంటనే ఖాళీ చేయాలి

ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్2 ప్రాజెక్ట్ విస్తరణ కొరకు రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో 104 ఎకరాల భూసేకరణ పూర్తి కాగా, దీనికి సంబంధించి 2015 సంవత్సరంలో ఇచ్చిన అవార్డు ప్రకారం సంబంధిత భూ సేకరణ అధికారి ద్వారా భూనిర్వాసితులకు చెల్లించిన 90 కోట్ల రూపాయల పరిహారంతో పాటు, 2020 సంవత్సరంలో ఆర్ అండ్ ఆర్ చట్ట ప్రకారం రావాల్సిన 55 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణయోగ్యమైన ప్లాట్లను కూడా వారికి కేటాయించడం జరిగిందని రామగుండం3 ఏరియా ఎస్టేట్స్ విభాగాధిపతి కె.ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రాజెక్ట్ విస్తరణ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న బ్లాస్టింగ్, తదితర పనుల వలన సమీపంలో ఉన్న గృహాలకు ప్రమాదం పొంచి ఉన్నందున, అంతేకాకుండా గత కొద్ది రోజుల క్రితం సంభవించిన భూప్రకంపనల వలన ఏర్పడిన పగుళ్లతో కూడా ప్రమాదం పొంచి ఉన్నందున సంబంధిత భూనిర్వాసితులు వెంటనే ఖాళీ చేయాల్సిందిగా వారు కోరారు.

## టి ఫైబర్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త.

టి ఫైబర్ ఇంటింటి ఇంటర్నెట్ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండలంలోని అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టి ఫైబర్ తెలంగాణ జోనల్ మెనేజర్ సురేష్, మెనేజర్ సంపత్ మాట్లాడుతూ టి ఫైబర్తో డెస్కటాప్ విడిఐ ఉపయోగాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టి ఫైబర్ ఎండి వేణు ప్రసాద్, ఎంఇఓ ఓదెలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా రైతు పట్ల వ్యవసాయ అధికారిని ఆగ్రహం

**-ఆవేదనతో తిరిగి వెళ్లిన సదరు మహిళ రైతు**

**ధర్మపురి ప్రభాతవార్త:**

ఒకవైపు ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్తుండగా, రైతు భరోసా దరఖాస్తు కోసం సోమవారం వ్యవసాయ కార్యాలయానికి వెళ్లిన ఓ మహిళా రైతు పట్ల వ్యవసాయ అధికారిని సింధూజ ఆగ్రహం వ్యక్తం చేస్తూ దురుసుగా ప్రవర్తించడంతో సదరు మహిళ ఆవేదనతో ఇంటికి వెళ్ళడంతో విషయం తెలుసుకున్న కొందరు రైతులు విచారం వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్యాలయానికి వెళ్లిన కొందరు రైతులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపట్నం గ్రామానికి చెందిన ఓ మహిళ రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవడానికి వ్యవసాయ కార్యాలయానికి వెళ్ళింది. దరఖాస్తు ఫారం నింపడానికి కార్యాలయంలో ఉన్న సింధుజను కోరింది. అందుకు ఆమె పనిలో ఉన్నానని వేరే వాళ్లతో నింపించి ఇవ్వమని బదులిచ్చింది. తనకు చదువు రాదని నింపే వాళ్ళు ఎవరు లేరని బదులిచ్చింది. తాను పనిలో ఉన్నానని ఆగ్రహం వ్యక్తం చేయగా, సదరు నిరక్షరాస్యురాలైన మహిళ దరఖాస్తు ఫారం నింపడానికి ఏదైనా ఖర్చు అయితే ఇస్తానని బదులు ఇవ్వడంతో ఆవేశానికి గురైన వ్యవసాయ అధికారిని ఆమె పట్ల మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ గది నుండి బయటకు వచ్చి కార్యాలయంలో ఉన్న కుర్చీని తన్నుకుంటూ వెళ్లింది. అక్కడ ఉన్న కొందరు వ్యక్తులు అధికారిని ప్రవర్తన పట్ల విచారం వ్యక్తం చేశారు. దాంతో సదరు మహిళా రైతు వ్యవసాయ అధికారిని తీరు పట్ల ఆవేదనాతో ఇంటికి వెళ్ళింది. అధికారులతో ఎలా మాట్లాడాలో తెలియని నిరక్షరాస్యురాలైన మహిళ రైతు పట్ల ఒక బాధ్యతగల అధికారిని దురుసుగా ప్రవర్తించడంతో కొందరు రైతులు సైతం ఆమె తీరు పట్ల విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై వ్యవసాయ అధికారిని సింధూజను వివరణ కోరగా తాను మహిళ పట్ల దురుసుగా వ్యవహరించలేదని, మహిళా రైతు తనను దరఖాస్తు ఫారం నింపమని అడగడంతో, తాను పనిలో ఉన్నానని బదులు ఇవ్వగా ఫారం నింపడానికి రూ. 20 రూపాయలు ఇస్తానని అనడంతో కొంత ఆవేశానికి గురికావల్సి వచ్చిందని తెలిపారు. తాను కుర్చీని తన్నలేదని గది నుండి బయటికి వెళ్తుండగా కాలు తాకి కుర్చీ పడిపోయిందని పేర్కొన్నారు.

## ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని తాసిల్దార్‌కు వినతిపత్రం

**ప్రభాతవార్త, పెగడపల్లి:**



ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని పిఆర్ టియూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ రవీందర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిఆర్ టియూ మండల అధ్యక్షులు ఎలుగు మునీందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సిపిఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యుపిఎస్‌ను ఉపాధ్యాయ సంఘం వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యు పి ఎస్ లో చేరొద్దని, ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఇవ్వాలని వినతి పత్రాన్ని మండల తాసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలుగు మునీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరి లక్ష్మిరాజం, మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రావణ్, అశోక్ రెడ్డి, శ్రీధర్, నరేష్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## ఓపీఎస్ ను పునరుద్ధరించాలని కోరుతూ తహశీల్దార్ కు వినతి పత్రం

**గొల్లపల్లి ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీంను వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ పిఆర్ టి యు గొల్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్, యుపిఎస్ లను రద్దు చేసి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలన్నారు .కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ విధానాన్ని తీసుకొస్తున్నట్లు గెజిట్ ప్రకటించి ఉపాధ్యాయులకు మరింత నష్టాన్ని చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు నష్టం కలిగించే చట్టాలు సంస్కరణలు తీసుకొస్తే పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సంధి శ్రీనివాసరెడ్డి, కరుణాకర్, రవి, రత్నాకర్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, జిల్లా కార్యదర్శి నరేందర్ మండల బాధ్యులు రవీందర్, లక్ష్మణ్, దయాకర్, తిరుపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకీకృత పెన్షన్ స్కీమ్ లో చేరవద్దు

**-అన్నాడి మోహన్ రెడ్డి**

**బుగ్గారం ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం కేంద్ర ప్రభుత్వం సి పి ఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ స్కీం (యు పి ఎస్ )లో తెలంగాణ రాష్ట్రం చేరవద్దని పి ఆర్ టి యు టీ ఎస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ అన్నాడి మోహన్ రెడ్డి కోరారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ల ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పి ఆర్ టి యు టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్స్ కీమును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి సతీష్ రావు, అశోక్ రాథోడ్, శ్రీనివాస్, రవి ప్రసాద్, మనోహర్, అరుణ్ కుమార్, సతీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందికి బీరువా బహుకరణ

**ఎండపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీలో ఏ ఎన్ ఎం ఆశ వర్కర్స్, మందులు భద్రపరచుకొనుటకు ఒక బీరువా అవసరం ఉన్నదని ఏఎన్ఎం విజయలక్ష్మి ,ఆశ వర్కర్లు ప్రమీలా కవిత చెప్పగానే. వెంటనే స్పందించినా జె ఎం ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు జీరెడ్డి మహేందర్‌రెడ్డి గ్రామ పంచాయతీలో డాక్టర్ లవ కుమార్ హెల్త్‌అసిస్టెంట్ శ్రీనివాస్, ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి బీరువా అంద చేయడం జరిగినది ,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గోమతి మాజీ సర్పంచ్ గోపాల లచ్చయ్య, ఏఎంసీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ , అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కొత్తూరు లింగయ్య నరేష్. గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పొన్నం గురువయ్య. గోపాల రాజయ్య సుంకపాక లచ్చయ్య సుంకపాక దేవదాసు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు బీరువాను బహూకరించినందుకు జీరెడ్డి మహేందర్ రెడ్డి కి వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు,

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**ఎండపల్లి, ప్రభాతవార్త:**



ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని పునరుద్ధరణ చేయాలని, మండల పి ఆర్ టీ యు ఉపా ధ్యాయ సంఘం నేతలు, భోజన విరామ సమయంలో ఎండపల్లి తహశిల్దార్ కి, రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ నుండి యుపిఎస్ కాకుండా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పీ ఆర్ టీ యూ ఎండపల్లి మం డల శాఖ తరపున వినతి పత్రం సమర్పిం చడం అయినది, ఈ . కార్యక్రమంలో పి ఆర్ టీ యూ మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మ రవి, జోగం శ్రీనివాస్ , ఉపాధ్యాయులు సంతోష్ , జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

## అపార్ కార్డు తప్పనిసరి విద్యార్థులందరికీ

**ఎం.ఈ.ఓ పోతు ప్రభాకర్**

**ధర్మారం ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువు తున్న విద్యార్థులకు ఇకపై ఆధార్ తరహాలో అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ అపార్) గుర్తింపు కార్డు తప్పనిసరి అని ధర్మారం మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు. ధర్మారం మండలం నందిమేడారంలో గల బాలురు మరియు బాలికల గురుకుల పాఠశాలల్లో అపార్ జనరేషన్‌కు సంబంధించి నమోదుకు ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేసి అపార్ ఐ.డి జనరేషన్ లో ఎదురయ్యే సమస్యలను ఎలా అదిగమించాలో సూచనలు ఇస్తూ అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు తమ తమ విద్యార్థులకు అపార్ ఐ.డి లను త్వరిత గతిన జనరేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని పిలుపునిచ్చారు.వన్ నేషన్ వన్ ఐడీ పేరుతో పన్నెండు అంకెలుండే ఈ కార్డులు ప్రతీ విద్యార్థికి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గురుకులాల ప్రిన్సిపల్స్ యుగేంధ్ర లక్ష్మి,విద్యాసాగర్, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ కుమార స్వామి బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గోపాల మిత్రకి సన్మానం


**ప్రభాతవార్త, పెగడపల్లి :**



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో బతికపల్లి పశువుల కృత్రిమ గర్భధారణ సెంటర్ క్రింద పనిచేస్తున్నటువంటి లింగంపల్లి నర్సయ్య కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్ ద్వారా మేలు రకపు ఆడజాతికి చెందిన గేద దూడలను ఇంజక్షన్ ద్వార పుట్టించారు ఈ మేరకు 72వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ అవార్డు లభించింది ఈ మేరకు పశు వైద్య పశుసంవర్ధక శాఖ జిల్లా కార్యాలయంలో సోమవారం జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్, జిల్లా సహాయ సంచాలకులు జిల్లా శిశు మహిళా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ నర్సయ్య ను ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఏ అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్ ,ఉపాధ్యక్షులు గరిగంటి రవి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిరియాల నాగేందర్ రెడ్డి, పర్యవేక్షకులు అశోక్ సీనియర్ అసిస్టెంట్ శైలజ, గోపాల మిత్రులు వి గంగారాం ,సిహెచ్ రవీందర్, పి అనిల్ ,సహాయ సహాయకులు అప్రోచ్ అలీ పాల్గొన్నారు

## మాజీ జెడ్పిటిసి కుటుంబ సభ్యులకు పరామర్శ

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జె ల స్వామి సతీమణి పెగడపల్లి మాజీ జెడ్పిటిసి గజ్జల వసంత అనారోగ్య కారణాలతో గత నాలుగు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు సోమవారం పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఐరుగురాల ఆనందం, నాయకులు మాదారపు కరుణాకర్ రావు, నగవత్ తిరుపతి నాయక్, బొమ్మెన స్వామి, ఆరెల్లి లక్ష్మి రాజం, పుల్లూరి సత్యనారాయణ పాశం శ్రీనివాస్ రెడ్డి, తోడేటి లోకేష్ యాదవ్ , మల్లికార్జున్ రెడ్డి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**



ప్రజావాణి లో చేసే ఫిర్యాదులను వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), లక్ష్మికిరణ్ (రెవిన్యూ), ఇతర ఉన్నత అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణి కి మొత్తం 298 దరఖాస్తులు రాగా ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగర పాలిక సంస్థకు 45, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 18, కొత్తపెల్లి తహసీల్దార్ కార్యాలయానికి 13 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భూమి సేకరించాలి.. సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతి మండలంలో కనీసం 10 ఎకరాల భూమిని గుర్తించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు) ఆదేశించారు. ఇందుకు దేవాదాయ శాఖ భూములను పరిగణనలోకి తీసుకోవాలని మండల అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మీ లాగిన్ లో ఉన్న అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో ధ్రువీకరించి కలెక్టర్ కు పంపించాలని అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్.. మండలాధికారులను ఆదేశించారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహ ణ పై సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించుటకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జనరల్ , వొకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు వచ్చే నెల 3 తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 02.00 గంటల నుంచి 05.00 గంటల వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఇంటర్ పరీక్షలు మార్చి 05 తేదీ నుండి 25 తేదీ వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫస్టియర్ విద్యార్థులు 5.065, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4,245 మొత్తం 9,310 మంది పరీక్షకు హాజరుకానున్నారని కలెక్టర్ వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో మొత్తం 16 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం పరీక్షల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని





ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని, ప్రతి కేంద్రం వద్ద ఏ.ఎన్.ఎం స్థాయిలో వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వ జేసెందుకు పోలీస్ స్టేషన్లలో తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నపత్రాలకు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలని, పరీ క్ష కేంద్రాల వ ద్ద తప్పనిసరిగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, సెంటర్లలో మాస్ కాపీయింగ్ మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఆర్టీసీ అధికారులు బస్సులు నడిపించాలని ఆదేశించారు. పరీక్షలకు విద్యార్థులకు ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ధైర్యం చెప్పాలని అన్నారు. జిల్లాలో పరీక్షలు నిర్వహించే పరీక్షలకు ప్రశ్నపత్రాలను పోలీసు వారి బందోబస్తు వుంచి తీసుకొని వెళ్లాలని, జిల్లాలోని రెవెన్యూ శాఖ పరీక్షా కేంద్రాలకు ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరు పై నిఘా వుంచాలని , 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు , ఫ్యాన్లు, లైట్లు సరి అయిన విధంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని , వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కీమ్యానాయక్ , జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. రజిత, ఆర్.టి.సి, సెస్, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులతో పోలీసులకు గుర్తింపు

**ఉత్సాహం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 10 మంది హెడ్ కానిస్టేబుల్స్ కు ఎఎస్ఐలుగా, ఇద్దరు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్స్ కు ఏఆర్ఎస్ఐలుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ వారి కార్యాలయంలో సోమవారం అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితోపాటు బాధ్యత పెరుగు తుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో... అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటామని, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మన ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని ఈ సందర్భంగా సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ , ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐ మల్లేశం, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రామగుండం కార్పొరేషన్‌కు ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం కార్పొరేషన్ పాలక వర్గం కాలపరిమితి ఈ నెల 26తో ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామగుండం మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, రామగుండం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రజలే కీలకం

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:**



గ్రామాల అభివృద్ధిలోప్రజలు కీలక పాత్ర పోషిస్తారని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, కందికట్కూర్, కిష్టారావుపల్లి, వల్లంపట్ల, అనంతారం, ఇల్లంతకుంట, ముస్కానిపేట, సోమారంపేట, అనంతగిరి, దాచారం గ్రామాల్లో 1 కోటి 86 లక్షల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు . గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవిత ప్రమాణాలను పెంచడమే తన ధ్యేయం అని తెలిపారు. రోడ్ల నిర్మాణం పూర్తి అయితే ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని, గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమవుతాయని వివరించారు. ప్రధాన రోడ్ల నుంచి గ్రామాలకు లింక్ రోడ్లు, అప్రోచ్ రోడ్లను నిర్మించేందుకు ప్రాధాన్యతనిస్తూ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వివిధ గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి. రాఘవ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, వీరేశం , కరుణాకర్ రెడ్డి, నేరేళ్ళ విజయ్ ,గజ్జెల రాజ శేఖర్ ,మ్యాకల శ్రీనివాస్ ,మల్లారెడ్డి ,ప్రతాప రెడ్డి , కీసరి సుజాత సంబంధిత అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వ్యవసాయ శాఖ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఏఏ పంటలు సాగు చేశారు? ఎరువులు ఇతర సామగ్రి పై ఆరా తీశారు. రైతు బీమా, పిఎం కిసాన్ తదితర పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలని సూచించారు. రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. శాఖ అధికారులు తమ పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను నిత్యం తనిఖీ చేయాలని, ఎరువులు, పురుగు మందుల నిల్వలు తదితర అంశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. డిఏపి ఇతర ఎరువుల నిర్వహణపై జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ను అడిగి తెలుసుకున్నారు. సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. శాఖ పురోగతి, పథకాల అమలు తదితర అంశాలపై ప్రతివారం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఏడిఏ రామారావు,మండలాల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు